అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
శుక్రవారం 05 మే 2022



ఫౌండేషన్ కోర్స్‌కు దరఖాస్తులు

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

ఎసి స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో విద్యా సంవత్సరం 2023- 24 కు సంబంధించి ఫౌండేషన్ కోర్స్‌కు దరఖాస్తు చేసుకోవాలని సాంఘిక సంక్షేమ శాఖ డిడి సల్మాన్ బాను గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 5 నెలల పాటు నిర్వహించే ఈ కోర్సును జూన్ 1వ తేదీ నుండి అక్టోబర్ 31 వరకు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఉచిత శిక్షణతో పాటు ఆర్ఆర్బి, ఎస్ఎస్సి, స్టేట్ సర్వీసెస్ ల కోసం 100 మంది అభ్యర్థులకు కూడా శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల కు చెందిన డిగ్రీ, పీజీ పూర్తి చేసిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అభ్యర్థులు tsstudycircle. co. in ద్వారా ఈనెల 14వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రవేశ పరీక్ష మే 21న ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహిస్తారని పేర్కొన్నారు

వంటా వార్పుతో పంచాయతీ కార్యదర్శుల నిరసన

నవతెలంగాణ- చిట్యాలటౌన్

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేయాలని చేపట్టిన సమ్మె ఈరోజు గురువారం 7వ రోజుకు చేరుకుంది. మండల కేంద్రం లో వంటా వార్పు ద్వారా జూనియర్ పంచాయితీ కార్యదర్శులు తమ నిరసనను కొనసాగించారు. ఈ సందర్భంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ 2019 ఏప్రిల్ 12వ తేదీన నియామకం పొంది, నెలకు 15 వేల గౌరవ వేతనంతో మూడేండ్ల ప్రొబేషనరీ పీరియడ్ ఒప్పందంతో ఈ ఉద్యోగంలో చేరామని, జీవో26 విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మూడేండ్ల ప్రొబేషన్ కాలాన్ని కాస్తా నాలుగేండ్లకు పెంచిందని తెలిపారు. గత నెల 11 వ తేదీ నాటికి తమ నాలుగు సంవత్సరాల ప్రొబేషన్ కూడా ముగిసినప్పటికీ ప్రభుత్వం స్పందించటం లేదని తమ ఆవేదనను వ్యక్తం చేశారు.



కంప్యూటర్ శిక్షణా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ- నల్లగొండ

తిప్పర్తి మండల కేంద్రంలోని నర్రా రాఘవరెడ్డి భవన్లో ఉచిత కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని తిప్పర్తి మాజీ జెడ్పీటీసీ, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి విద్యార్థులకు పిలుపునిచ్చారు. గురువారం తిప్పర్తి మండల కేంద్రంలో నర్రా రాఘవరెడ్డి భవన్ లో నిర్వహిస్తున్న ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని సుధాకర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మండల విద్యార్థులు యువకులు ఈ ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని ఉపయోగించుకొని వారి నైపుణ్యత పెంపొందించుకోవాలని కోరారు. ఈ రోజుల్లో కంప్యూటర్ ఈ కరణ వేగవంతంగా పెరుగుతున్న తరుణంలో ప్రతి ఒక్కరు కంప్యూటర్ పై అవగాహన పెంపొందించుకోవాలని చురుకుగా తయారు కావడానికి దీనిని ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నన్నూరి వెంకటరమణారెడ్డి, పుచ్చకాయల నర్సిరెడ్డి, ఉట్నూరి నారాయణరెడ్డి, మండల కార్యదర్శి మన్నెం బిక్షం, సిఐటియు మండల కన్వీనర్ భీమగాని గణేష్, ఆకిటి లింగయ్య ,కెవిపిఎస్ మండల కార్యదర్శి గంటెకంపు రమణయ్య, మహిళా సంఘం నాయకురాలు జంజిరాల ఉమా, సంధ్యా, తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిలో రాష్ట్ర పౌరసరఫరాల చైర్మెన్ రవీందర్‌సింగ్ పర్యటన

- ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన



నవతెలంగాణ -భువనగిరి రూరల్

జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల తీరును రాష్ట్ర పౌరసరఫరాల చైర్మెన్ రవీందర్ సింగ్ గురువారం జిల్లాలో పర్యటించి, పరిశీలించారు. మొదటగా పీఏసీఎస్ గూడూరు, జేనేపల్లి కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు తీరును పరిశీలించారు. రైతులు ధాన్యంఆరబెట్టి తూర్పార బట్టి తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. తూకం వేసిన వడ్లను వెంటనే కేటాయించిన మిల్లులకు రవాణా చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు సరిపడే కార్పెండెంట్ సమకూర్చాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. జిల్లాలోని కాదండ రైస్ మిల్లును సందర్శించి మిల్లర్లు తగినంత హమాలీ వర్కర్ల ఏర్పాటు చేసుకొని ధాన్యం లారీలను వెంటనే దిగుమతి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ గోపికృష్ణ, డీఎస్‌ఓ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

జర్నలిస్టులపై వివక్ష తగదు

- వారివి న్యాయమైన డిమాండ్లు
- పభుత్వం వెంటనే స్పందించాలి
- ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి



నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

ప్రజా సమస్యలను వెలికి తీసి వాటిని కండ్లకు కట్టినట్టు చూపిస్తూ.. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులపై వివక్ష తగదని, వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కారం చేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దండంపెల్లి సత్తయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గతంలో ఇచ్చిన వాగ్దానాలను వెంటనే నిలబెట్టుకోవాలని జర్నలిస్టులందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులందరికీ ఇండ్లు, ఇండ్లస్థలాలు ఇవ్వాలని కోరుతూ టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు ఐద్వా , సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతును తెలియజేస్తూ మాట్లాడారు. నిత్యం సమాజ సేవకే అంకితమైన జర్నలిస్టులు కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలతో సరైన తిండి కూడా తినలేక అనారోగ్యం పాలవుతున్నారని, పిల్లల ఫీజుల కట్టలేని దుస్థితిలో ఉన్నారని ఆవేదన చెందారు. రాష్ట్రంలో నేటి వరకు ఏ జిల్లాలో, ఏ మండలంలో ఇల్లు, ఇళ్ల స్థలాలు ఇచ్చిన దాఖలాలు లేవని ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రతి జర్నలిస్టుకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆరోగ్య భద్రతను కల్పించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు వారు చేసే పోరాటానికి ఐద్వా తరపు నుండి ఎల్లవేళలా మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. అనంతరం టి డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్.కె ఆయుబ్, గౌరవ అధ్యక్షులు పుప్పాల మట్టయ్య, జిల్లా సహాయ కార్యదర్శి మేకల వరుణ మాట్లాడుతూ



తెలంగాణ మొదటి ప్రభుత్వం జర్నలిస్టులకు ఇల్లు, ఇండ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చిందన్నారు.. ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు గడిచిందని నేడు మళ్లీ ఎన్నికలు వచ్చే సమయం ఆసన్నమైన జర్నలిస్టులకు న్యాయం జరగలేదని ఆవేదన చెందారు. సుప్రీంకోర్టులో కేసు పెండింగ్ లో ఉందని సాకును చూపిస్తూ ఇన్ని రోజులు కాలయాపన చేశారని ఆరోపించారు. సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎల్వి. రమణ జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని తీర్పు చెప్పినప్పటికీ ప్రభుత్వ స్పందించకపోవడం విచారకరమన్నారు. సభలు, సమావేశాలలో మాత్రమే జర్నలిస్టులకు అన్ని చేస్తామని.. సకల సౌకర్యాలు కల్పిస్తామని ప్రకటనలు చేస్తూ మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఇటీవల ముఖ్యమంత్రి కేసీఆర్ ఖమ్మం బహిరంగ సభలో, అదేవిధంగా హైదరాబాద్ లో నిర్వహించిన సభలోను జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇస్తామని ప్రకటించారని మరోసారి గుర్తు చేశారు. ఎన్నిసార్లు ప్రకటనలు చేసిన ఆచరణకు మాత్రం నోచుకోవడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఓపక్క ఇల్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశామని చెబుతూ ఉంటే జిల్లా కలెక్టర్ డివిజన్, మండల కేంద్రాలలో ప్రభుత్వ భూమిని గుర్తించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. భూమి ఉందో లేదో తెలియని పరిస్థితులలో జిల్లా అధికారులు ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితులలో జర్నలిస్టులకు ఇండ్లు, స్థలాలు ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలోను ప్రాధాన్యత ఇవ్వాలని గతంలోని కోరినట్లు పేర్కొన్నారు.



జీతాలు లేనప్పటికీ సమాజసేవకే అంకితమైన జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని నేటికి ప్రవేశ పెట్టకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా జర్నలిస్టులందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యాచరణలో భాగంగా ఈనెల 15న హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద భారీ ధర్నా కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. ఆలోగా జర్నలిస్టులందరికీ ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. హైదరాబాద్లో జరిగే ధర్నా కార్యక్రమానికి జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. టీ డబ్ల్యూజేఎఫ్ నల్లగొండ డివిజన్ అధ్యక్షులు జాజాల కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి వెంకన్న, మనోజ్, నేషనల్ కౌన్సిల్ మెంబర్, గాదె రమేష్ అక్రిడేషన్ కమిటీ సభ్యులు సంజీవ, నాయకులు మంద సైదులు, కాజా అమీదుద్దీన్, నరేందర్ రెడ్డి, గుండా మల్లేష్, ఆర్. రమేష్, నాగరాజు, శ్రీను, శ్యామ్, యాదగిరి, నల్లగొండ డివిజన్ ప్రధాన కార్యదర్శి, వీరబోయిన పంచలింగం, కోశాధికారి పుష్పలత, కార్యవర్గ సభ్యులు ఎం. రాంప్రసాద్, ఎస్. సంజీవ తదితరులు పాల్గొన్నారు.

అలాట్‌మెంట్ ప్రకారం ధాన్యం దిగుమతి చేసుకోవాలి

- కేంద్రాలకు సకాలంలో లారీలను పంపాలి
- ఏఈవోల సర్టిఫికెట్ తోనే కాంటాలు వేయాలి
- మిల్లర్లు, కాంటాక్ట్ లు, అధికారులతో జేసీ సమీక్షా సమావేశం



నవతెలంగాణ-మిర్యాలగూడ

జిల్లా అధికారులు చేసిన అలాట్‌మెంట్ ప్రకారమే రైస్ మిల్లర్లు ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ భాస్కరరావు ఆదేశించారు గురువారం ఆర్డీఓ జయ చంద్రా రెడ్డి, డీఎస్ఓ వెంకటేశ్వర్లు సివిల్ సప్లై డిఎం నాగేశ్వరరావుతో కలిసి స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో రైస్ మిల్లర్లు, లారీ కాంట్రాక్టర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అంతకుముందు సాగర్ రోడ్ లోని శ్రీవల్లి రైస్ కార్పొరేషన్ ను సందర్శించారు. మిర్యాలగూడ మండలంలోని బాదులాపురం, మాడుగులపల్లి మండలంలోని కుక్కడం వద్ద ఉన్న గోదాములను సందర్శించి దిగుమతి పై ఆరా తీశారు. లారీ అసోసియేషన్ వద్దకు వెళ్లి లారీల అలాట్మెంట్ పై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో ధాన్యం నాణ్యత పై వ్యవసాయ శాఖ ఏఈవోలు పరిశీలించి సర్టిఫైడ్ చేస్తారని దాని ఆధారంగా వెంటనే కాంటాలు వేసి ఎగుమతికి చర్యలు తీసుకోవాలన్నారు. ఏఈఓలు ఇచ్చిన సర్టిఫికెట్ ఆధారంగా మిల్లర్లు ధాన్యం దిగుమతి చేసుకోవాలన్నారు. ఈ విషయంపై మిల్లర్లు పేర్చి పెడితే చర్యలు తీసుకుంటామన్నారు జిల్లా అధికారులు కేటాయించిన ప్రకారం ధాన్యాన్ని దిగుమతి చేసుకునేందుకు అలాట్మెంట్ చేశారని దాని ఆధారంగా తప్పనిసరిగా ఆ మేరకు ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని ఆదేశించారు. కొన్ని మిల్లులు జీరో దిగుమతి ఉందని అలా ఉండకూడదు అని సూచించారు ప్రతి రైస్ మిల్లు తమకు కేటాయించిన ప్రకారం ధాన్యం దిగుమతి చేసుకోవాల్సిందేనని చెప్పారు. లారీ అసోసియేషన్ వద్దకు కొందరు రైతులు వెళ్లి డ్రైవర్లకు డబ్బులు ఇచ్చి లారీలను తెప్పించుకుంటున్నారని అలా చేయకూడదని సూచించారు లారీ కాంట్రాక్టర్లు సకాలంలో కొనుగోలు కేంద్రాలకు లారీలను అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు రైతుల వద్ద డబ్బులు తీసుకున్నట్లయితే డ్రైవర్ల పై కేసులు నమోదు చేస్తామన్నారు. ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని ఎగుమతి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని అదేవిధంగా మిల్లర్లు ధాన్యం దిగుమతి చేసుకోవాలని సూచించారు. ఇందులో అలసత్వం వహించవద్దని అలా చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సివిల్ సప్లై, రెవెన్యూ, వ్యవసాయ శాఖ, పోలీసులు సమన్వయంగా వ్యవహరిస్తూ రైతులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అనిల్ కుమార్, సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ రామకృష్ణారెడ్డి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, సివిల్ సప్లై డిటి సురేందర్ సింగ్, రూరల్ ఎస్సై రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

మేడే వారోత్సవాల సందర్భంగా 7న భువనగిరిలో జరిగే బహిరంగ సభ

- సీఐటీయూ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు దాసరి పాండు కల్లూరి మల్లేశం

నవతెలంగాణ - భువనగిరి

మేడే వారోత్సవాల ముగింపు సందర్భంగా ఈ నెల7న భువనగిరిలో జరిగే కార్మిక గర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశంలు కార్మికులకు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఆ సంఘం కార్యాలయంలో జరిగిన జిల్లా



ఆఫీస్ బేరర్స్ సమావేశం సందర్భంగా మే 7న భువనగిరిలో జరిగే బహిరంగ సభ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడే వారోత్సవాల సందర్భంగా జిల్లాలోని వివిధ కేంద్రాలలో కార్మికులకు సాంస్కృతిక కార్యక్రమాలు,ఆట,పాటలు నిర్వహిస్తూ ముగింపు సందర్భంగా 7న బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.137 సంవత్సరాల క్రితం అమెరికాలోని చికాగో నగరంలో పోరాడి ఎనిమిది గంటల పనిని సాధించిన అమరవీరుల స్ఫూర్తిని కాలరాస్తూ ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలుగా మార్చుతూ మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చిందన్నారు. సంఘటితంగా కార్మికులు ఎనిమిది గంటల పని కోసం, కార్మికుల ఉద్యోగ భద్రత కోసం, కార్మికుల సంక్షేమం కోసం పోరాడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని మేడే అమరవీరుల పోరాట వారసత్వ కొనసాగింపులో భాగంగా జరిగే ఈ బహిరంగ సభలో జిల్లాలోని అన్ని రంగాల కార్మికులుపాల్గొని జయప్రదం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ వీరయ్య గారు, ప్రజాసంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బోడభాగ్య, ఎండి పాషా, తుర్కపల్లి సురేందర్ జిల్లా సహాయ కార్యదర్శులు మాయ కృష్ణ, గొరిగే సోములు, గడ్డం ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌టీఆర్‌కు భారతరత్న అవార్డు ఇవ్వాలి

- ఎన్‌టీఆర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి



నవతెలంగాణ-చౌటుప్పల్

మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావుకు భారతరత్న అవార్డు ఇవ్వాలని మాజీ ఎంపీ, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. గురువారం ఎన్‌టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా భువనగిరి పార్లమెంట్ మినీ మహానాడును మునుగోడు నియోజకవర్గం చౌటుప్పల్ పట్టణంలోని కళాశ్రీ ఫంక్షన్‌హాల్‌లో ఆ పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి జక్కలి అయిలయ్యయాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. అంతకుముందు పట్టణకేంద్రంలోని మాజీ మంత్రి స్వర్గీయ ఎలిమినేటి మాధవరెడ్డి విగ్రహానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణంలోని 65వ నెంబర్ జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. ఆ పార్టీ జెండాను రావుల చంద్రశేఖర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఎన్‌టీఆర్, మాధవరెడ్డి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడారు. ఎన్‌టీఆర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం ఎంతో శ్రమించిన గొప్ప మహనీయుడు ఎన్‌టీఆర్ అన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలోనే ఈ ప్రాంతం అభివృద్ధి జరిగిందన్నారు.. ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధికి మాజీ మంత్రి మాధవరెడ్డి ఎంతో కృషిచేశారన్నారు. టీడీపీకి పూర్వ వైభవం తెచ్చేందుకు ప్రతి కార్యకర్త సైనికునిలా పనిచేయాలన్నారు. ఈ సభలో నాయకులు బక్కని నర్సింహులు, కుందారపు కృష్ణమాచారి, నన్నూరు నర్సిరెడ్డి, బంటు వెంకటేశ్వర్లు, అంజయ్య, రామినేని హరీశ్, షకిలారెడ్డి, చింతకింది చక్రపాణి, ఆకారం రమేశ్, బడుగు లక్ష్మయ్య, తల్లూరు జీవన్, జయరామ్, అశోక్‌కుమార్‌గౌడ్, చంద్రహాస్, పార్టీ మండల, మున్సిపల్ అధ్యక్షులు ఎమ్‌డి.హన్నూబాయి, బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, నల్ల పర్వతాలుయాదవ్, మారగోని అశోక్‌గౌడ్, సుంకరి జంగయ్యగౌడ్, గుమ్మడి గోవర్ధన్‌రెడ్డి, ఎమ్‌డి.వహీద్, సిలివేరు నర్సింహా, పార్వతమ్మ, సుదర్శన్, లింగయ్య, శ్రీకాంత్, చెరుకు అశోక్‌గౌడ్, తొర్పునూరి శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

ఉదయించిన...సముద్రం

- ఉత్కంఠ భరితమైన.. ఆ క్షణాలు
- ట్రయల్ రన్ సక్సెస్
- సాకారమైన వెంకన్న 19 ఏండ్ల కల
- ఫలించిన నవ తెలంగాణ అక్షర భగీరథ యజ్ఞం
- ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ శ్రేణుల పాలాభిషేకం
- సీఎం కేసీఆర్ కు ప్రత్యేక ధన్యవాదాలుఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య







నవతెలంగాణ -నార్కట్‌పల్లి

మునుగోడు నకరేకల్ తుంగతుర్తి నియోజకవర్గాల్లో లక్ష ఎకరాలకు సాగునీరు అందించే బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టు ఈ ప్రాంత రైతుల, ప్రజల చిరకాల కోరిక 19 సంవత్సరాల అధికారుల భగీరథ ప్రయత్నం ప్రజాప్రతినిధుల సహకారంతో 700 కోట్ల రూపాయలతో చేపట్టిన బ్రాహ్మణ వెల్లంల ఎత్తిపోతల పథకం ప్రాజెక్టుకు పనులు పూర్తి చేసుకొని బుధవారం రాత్రి అధికారులు చేపట్టిన ట్రయల్ రన్ విజయవంతమైంది.

ఉత్కంఠ భరితమైన.. ఆ క్షణాలు...

బ్రాహ్మణ వెల్లంల ఎత్తిపోతల ఉదయ సముద్రం ప్రాజెక్ట్. 10 కిలోమీటర్ల సొరంగ మార్గం. పూర్తిచేసుకుని చౌడంపల్లి గ్రామంలో ఉన్న సర్జికల్ హౌస్ మోటార్ల ద్వారా ప్రాజెక్టులో నీరు పోసేందుకు అధికారులు గత నెల రోజులుగా చేపట్టిన మోటార్ల డ్రైరెన్, విజయవంతం కావడంతో బుధవారం ఉదయం నుంచి ప్రాజెక్టులో నీరు పోసేందుకు అధికారులు చేపట్టిన ట్రయల్ రన్ రాత్రి 10:30 కు సంపులో నీరు పోసేందుకు సిద్ధమవుతున్నట్టు సమాచారం స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు చుట్టుపక్క ప్రజలకు తెలియడంతో ప్రజలందరూ అక్కడి చేరుకొని పంపు హౌస్‌లోకి నీరు వచ్చే క్షణాలను ఉత్కంఠ భరితంగా ఎదురుచూశారు. నీరు రాగానే ప్రతి ఒక్కరిలో ఆనందం వెల్లివిరిసి కేరింతలు కొడుతూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ ప్రాంత ప్రజల కోరిక నెరవేరిందని హర్షం వ్యక్తం చేశారు.

సాకారమైన వెంకన్న 19 సంవత్సరాల కల..

భువనగిరి పార్లమెంట్ సభ్యులు ఏఐసీసీ క్యాంపెనర్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నిర్మానుష ప్రాంతంలో రైతుల ప్రయోజనాల కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డిని ఒప్పించి 2004 సెప్టెంబర్ 4న 700 కోట్ల రూపాయల అంచనాలతో శంకుస్థాపన చేసి 20 07 సంవత్సరంలో పనులు ప్రారంభమైన బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్ట్ 19 సంవత్సరాల పోరాటంతో ఎట్టకేలకు పూర్తి అయింది. ప్రాంతాలతో, సమావేశాలతో సంబంధం లేకుండా బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టును పూర్తి చేయాలని పదేపదే అధికార ప్రతిపక్ష ముఖ్యమంత్రుల వెంటపడి, నిత్యం అధికారులతో ఎప్పటికప్పుడు రివ్యూ నిర్వహిస్తూ ప్రాజెక్టు స్థితిగతుల వివరాలను తెలుసుకుంటూ ముందుకు నడిపించిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి భగీరథ ప్రయత్నం ఎట్టకేలకు ఫలించింది.

ఫలించిన నవ తెలంగాణ అక్షర యజ్ఞం

2004 సెప్టెంబర్ 4 నుంచి ప్రజాశక్తి దినపత్రిక ప్రాజెక్టు కోసం పూర్తి కోసం రైతులతో అధికారులతో ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటూ ప్రభుత్వాలను కదిలించే విధంగా ప్రత్యేక కథనాలను ప్రచురించింది అదే తరహాలో 2015లో నవ తెలంగాణ రూపం తరం చెందిన పత్రిక ప్రాజెక్టు పూర్తి కోసం అక్షర భగీరథ యజ్ఞాన్ని కొనసాగించింది. నిధుల లేమి అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు సేకరించడం, ప్రచురించడం ద్వారా ప్రాజెక్టు పూర్తి కోసం తమ వంతు అక్షర యజ్ఞాన్ని కొనసాగించిందని రైతులు హర్షం వ్యక్తం చేశారు

ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

బ్రాహ్మణ వెల్లంల సొంత గడ్డపై నీటి సోయాగులతో పరవళ్ళు తొక్కాలని ఆశించి మంత్రి పదవిని త్యాగం చేసి ప్రాజెక్టు కావాలని పట్టుబట్టి అలనాటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిని ఒప్పించి ప్రాజెక్టును మంజూరు చేయించిన భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంక ట్ రెడ్డి కి ఈ ప్రాంత రైతులు ప్రజల పక్షాన కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు వద్ద 12 అడుగుల భారీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నకరేకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ రవీందర్ పార్టీ మండల అధ్యక్షులు భత్తు లఉషయ్య గౌడ్, ఎంపీటీసీ కొంపెల్లి సైదులు సర్పంచ్ నూకల శంకర్, ఉపసర్పంచ్ వడ్డే భూపాల్ రెడ్డి, భరత్ గౌడ్ యూత్ కాంగ్రెస్ నాయకులు జిల్లా చిన్న, చిట్యాల కట్టంగూర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ కు ప్రత్యేక ధన్యవాదాలు
ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టుకు పట్టుబట్టి నిధులు మంజూరు చేసి ఎట్టకేలకు పూర్తిచేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కు నకరికల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గురువారం బ్రాహ్మణ వెల్లంలలో భారీ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి రైతులతో కలిసి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాంత రైతుల ప్రయోజనాల కోసం రైతు బాంధవులు ముఖ్యమంత్రి నిధులు మంజూరు చేయడంతో చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి, ఆ గ్రామ సర్పంచ్ యానాల మాధవి అశోక్ రెడ్డి, ఎంపీటీసీ చిరుమర్తి యాదయ్య పార్టీ మండల అధ్యక్షులు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన మార్కెట్ చైర్మెన్



త్రిపురారం:త్రిపురారం మండల పరిధిలోని కొణతాలపల్లి గ్రామపంచాయతీలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం నిడమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ మర్ల చంద్రారెడ్డి పరిశీలించారు. అనంతరం రైతుల సమస్యల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. సమస్యను ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తానని రైతులకు వివరించారు. వారి వెంట వెలుగు ఏపీఎం అశోక్ కుమార్ ,సి సి దేవ్ సింగ్, రైతులు తదితరులు ఉన్నారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

2

శుక్రవారం 05 మే 2022

కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

నవ తెలంగాణ -దేవరకొండ



ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ ఎంపీపీ నల్ల గాసు జానీ యాదవ్ అన్నారు. గురువారం మండల లోని మడమడక గ్రామంలో కంటి వెలుగు క్యాంప్ ను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కొర్ర గౌతమి-రాంసింగ్ నాయక్, సర్పంచు కావటి ఆంజనేయులు, కసారం సర్పంచు యాదయ్య,మడమడక ఉప సర్పంచ్ తిరుపతయ్య,పంచాయతీ కార్యదర్శి నిరంజన్, వార్డు సభ్యులు శ్రీను,ఇస్మాయిల్, అధికారులు రాణి, లచ్చయ్య, వెంకటయ్య, చంద్రయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు .

కేసీఆర్ ప్రాజెక్టులను కట్టలేడు

- పెండింగ్ ప్రాజెక్టులను మేమే పూర్తి చేస్తాం
- మనస్పర్థాలు ఉంటే పార్టీలోనే చర్చించుకోవాలి
- మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి

నవతెలంగాణ -నల్లగొండ



కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నంతసేపు తెలంగాణలో ఏ ప్రాజెక్టులు కట్టలే డని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి స్పష్టం చేశాడు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధికారులకు వస్తే పెండింగ్ ప్రాజెక్టులన్ని మేమే పూర్తి చేస్తామని తెలిపారు. అదేవిధంగా మరో ఏడు లక్షల ఎకరాలకు సాగు నీరు అందిస్తామని అన్నారు. కాంగ్రెస్ హయంలో ఉమ్మడి జిల్లాకు 14 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని చెప్పారు. 8 సంవత్సరాలుగా కెసిఆర్ ప్రభుత్వం కనీసం కాలువలు కూడా తొవ్వలేదని, పేద ప్రజలకు ఒక ఇండ్లు కూడా కట్టి ఇవ్వలేదని జానారెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. నాయకుల మధ్య ఎన్ని మనస్పర్థాలు ఉన్న పక్కనపెట్టి నాయకులు కార్యకర్తలు పార్టీకి పనిచేయాలని పేర్కొన్నారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నల్లగొండలో జరిగిన నిరుద్యోగ నిరసన సభను విజయవంతం చేసినందుకు నిరుద్యోగులకు, కార్యకర్తలకు, నాయకులకు అభినందనీయమన్నారు. అదేవిధంగా ఈనెల 8న హైదరాబాద్లోని సరూర్నగర్ లో జరిగే నిరుద్యోగుల నిరసన గర్జన సభకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ హాజరవుతున్నందున నిరుద్యోగులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో పీసీసీ ఉపాధ్యక్షులు చెరుకు సుధాకర్, ప్రధాన కార్యదర్శులు కొండేటి మల్లయ్య, పున్న కైలాస్ నేత, నాయకులు తండు సైదులు గౌడ్, డిసిసి జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్, వైస్ ఎంపీపీ జిల్లే పల్లి పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు సెల్ ఫోన్లు అందజేత



నవతెలంగాణ -నల్లగొండ

సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ ద్వారా నల్లగొండ 2 టౌన్ పరిధిలో పోగొట్టుకున్న,చోరికి గురైన మొబైల్ ఫోన్లను గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో 50 మంది బాధితులకు ఎస్పీ కె. అపూర్వరావు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోయిన లేదా దొంగలించబడిన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ అనే వెబ్ సైట్ లో సంబంధిత వివరాలను నమోదు చేసుకున్నట్లైతే అలాంటి మొబైల్స్ ను ఈ పోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా సాంకేతికను ఉపయోగించి మొబైల్ ఫోన్లను వెతికి పట్టుకొని ఉత్తమ ప్రతిభ కనబరిచి 2 టౌన్ ఎస్ఐ రాజశేఖర్ రెడ్డి, సిబ్బంది బాలకోటి, శంకర్లను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రొబేషనరీ ఐపీఎస్ శేషాద్రిని రెడ్డి, అడిషనల్ యస్.పి కె.ఆర్.కె ప్రసాద రావు,నల్లగొండ డి.యస్.పి నల్లగొండ డిఎస్పి నరసింహారెడ్డి, యస్. ఐ రాజశేఖర్ రెడ్డి,సిబ్బంది బాలకోటి,శంకర్ పాల్గొన్నారు.

తల్లి మందలించినందుకు కూతురు ఆత్మహత్య

నవతెలంగాణ- నల్లగొండ




కూతురుని చదువు విషయంలో తల్లి మందలించినందుకు మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం జిల్లా కేంద్రంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... పట్టణంలోని సతీష్ నగర్ కు చెందిన పొడిసిరి కిరణ్మయి (14) 9వ తరగతి చదువుతుంది. బుధవారం ఆమె తల్లి పుష్ప చదువుల విషయంలో కూతురును మందలించింది. కూతురు ఈ విషయాన్ని మనసులో పెట్టుకొని మనస్తాపం చెంది బుధవారం రాత్రి ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

నేడు బుద్ధవనంలో ఘనంగా జయంతి వేడుకలు

- హాజరు కానున్న మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యే నోముల భగత్

నవతెలంగాణ -నాగార్జునసాగర్



తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నాగార్జునసాగర్ లో తీర్చిదిద్దిన బుద్ధవనం,బౌద్ధ వారసత్వ థీమ్ పార్క్ లో నేడు బుద్ధ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు బుద్ధవనం ప్రత్యేకాధికారి మల్లెపల్లి లక్ష్మయ్య గురువారం విలేకర్లకు తెలిపారు. బౌద్ధ ప్రబోధకుడు అష్టాంగ మార్గ దర్శకుడు సిద్ధార్థ గౌతమ బుద్ధుని 2567 బుద్ధ జయంతి సందర్భంగా హైదరాబాదులోని 125అడుగుల బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం నుండి 200కార్లతో బౌద్ధ ర్యాలీ ఉదయం 7:45కు బయలుదేరుతుందని పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, హోం శాఖ మంత్రి మహమూద్ అలీ జండా ఊపి కార్ల ర్యాలీని ప్రారంభిస్తారని మధ్యాహ్నం ఒంటిగంటకు ర్యాలీ బుద్ధవనం చేరుకుంటుందని తెలిపారు. మార్గమధ్యంలో ప్రజలకు అభివాదం తెలుపుకుంటు సాయంత్రం ఐదు గంటలకు బుద్ధ పాదాల వద్ద మహా బోధి, బుద్ధ విహార ,సిరా బౌద్ధారామం, మైసూర్ వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తామన్నారు. పూర్వ యూజీసీ చైర్మెన్ ఆచార్య సుఖదేవ్ టిబెట్ వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తారు. బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా తెలంగాణ శాఖ కార్ల ర్యాలీకి మార్గదర్శకం చేస్తుందన్నారు. సాయంత్రం జరిగే కార్యక్రమం ప్రత్యేకంగా ఉంటుంది. బుద్ధుని పాదాల వద్ద బౌద్ధ బిక్షుల ప్రార్థనలు సమావేశ మందిరంలో పూజ్య బిక్షు సంఘపాలజీ బుద్ధ జయంతి ప్రాముఖ్యత బుద్ధుని జీవితంలో విశేష ఘట్టాలపై ధర్మ ప్రవచనం చేయనున్నట్లు తెలిపారు.సాయంత్రం వేళ 278 ఎకరాల బుద్ధవనంలో మంత్రులు స్థానిక శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ రాజకీయ ప్రతినిధులు బౌద్ధ గురువులు పాల్గొని విద్యుత్ దీపాలను వెలిగిస్తారు. కార్యక్రమానికి తెలంగాణ పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్,స్థానిక ఎమ్మెల్యే నోముల భగత్,పర్యాటక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా,టూరిజం మేనేజింగ్ డైరెక్టర్ బి.మనోహర్, కన్సల్టెంట్ ఈమని శివనాగిరెడ్డి, సుధన్ రెడ్డి పర్యాటకశాఖ, బుద్ధవనానికి సంబంధించిన అధికారులు, ప్రముఖులు, అభిమానులు,సిబ్బంది, పాల్గొంటారని ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య కార్యక్రమానికి సంబంధించిన వివరాలను తెలిపారు.

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల మంజూరులో ప్రభుత్వం విఫలం

నవతెలంగాణ-పెద్దవూర



జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇల్లు మంజూరు చేయాడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుఫెడరేషన్(టిడబ్ల్యూజెఎఫ్) నాగార్జున సాగర్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శిలుమూల శేఖర్ రెడ్డి, నామలింగయ్య విమర్శించారు.రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం. కలెక్టరేట్ కార్యాలయం ఎదుట చేపట్టనున్న ధర్నాకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయలేదని, దీనివల్ల అనేక మంది పేద జర్నలిస్టులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇండ్లు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా జర్నలిస్టులు,రమణ, ఇబ్రహీం,సైదులు,సతీష్, రవిశంకర్,వెంకటసుబ్బయ్య, సూర్యయ్య,రవి,శ్రీధర్ రెడ్డి, హరి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ నిధులు గోల్ మాల్ సర్పంచ్‌ని వెంటనే సస్పెండ్ చేయాలి



నవతెలంగాణ -మాడుగులపల్లి

మాడుగులపల్లి మండల కేంద్రం గ్రామ పంచాయతీ లో గత అయిదు నెలల నుండి గ్రామ సభలు ఏర్పాటు చేయకుండా వార్డ్ నంబర్ ల మీటింగ్ లు పెట్టకుండా సర్పంచ్ తూనం శోభ రవి ఏక పక్షంగా తీర్మానాలు ఇస్తూ వార్డ్ నంబర్ లకి సమాచారం ఇవ్వకుండా తన ఇష్టానుసారంగా గ్రామ పంచాయితీ నిధులను కాలీ చేస్తున్నారని ఐదుగురు వార్డు సభ్యులు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ నిధులను వార్డు నెంబర్లకు సమాచారం ఇవ్వకుండా ఇష్టానుసారంగా వాడుకోవడమే కాకుండా పెట్రోల్ బంక్ లో గ్రామపంచాయతీ వాహనానికి వాడవలసిన ఇంధనాన్ని కూడా తమ సొంత వాహనాలకి గ్రామ పంచాయితీ నిధుల నుండి వాడుకుంటున్నారని పేర్కొన్నారు.అదే విధంగా బృహత్ పల్లె ప్రకృతి వనంలో ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా సౌకర్యాలు కల్పించకుండా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసినట్టు తెలిపారు..ఇటీవల మాడుగులపల్లి నల్ల కుంట నుండి సదరు కాంట్రాక్టర్ కి గ్రామ సభ నిర్వహించకుండానే తీర్మాన కాపీ ఇచ్చారని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామ పంచాయితీ నిధులను కాజేస్తూ ఇదేమని అడిగిన మమ్మల్ని సర్పంచ్ భర్త తూనం రవి గ్రామ పంచాయితీ వద్ద తామను వీడియో తీస్తూ బయబ్రాంతులకి గురిచేశాడని పేర్కొన్నారు. ఈ విషయంపై ఈ నెల 2న కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు.ప్రకటన విడుదలచేసిన వారిలో ఐదుగురు వార్డుసభ్యులైన నరేష్,రామకృష్ణ,నాగరాజు,స్వాతి,అలివేలు ఉన్నారు.



జూనియర్ పంచాయతీ సెక్రెటరీలను క్రమబద్ధీకరించలి: సీపీఐ(ఎం)

నవ తెలంగాణ- నల్లగొండ

తెలంగాణ ప్రభుత్వం జూనియర్ పంచాయతి సెక్రెటరీలను తక్షణమే క్రమబద్ధీకరించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నన్నూరి వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం తిప్పర్తి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ సెక్రెటరీలకు ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మద్దతు తెలిపి మాట్లాడారు . పంచాయతీ సెక్రెటరీ సకల సేవలను ప్రభుత్వం ఉపయోగించుకుంటూ వారి పట్ల కపట ప్రేమ కనబరుస్తుందన్నారు. ముగిసిన ప్రొబిషన్ పిరియడ్ ను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఇచ్చిన జీవోకు కట్టుబడి వారిని క్రమబద్ధీకరించి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. వెంటనే చర్చలకు పిలిచి వారు పెట్టిన న్యాయమైన డిమాండ్ల అన్నింటిని నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు భీమగాని గణేష్, ఆకిటి లింగయ్య, గంటెకంపు రమణయ్య, కంచర్ల జానయ్య ,పంచాయతీ సెక్రటరీలు రేణుక, భవిత, నర్మద, రాధ, మహేష్ ,ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సీపీఆర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి



- ఎంపీపీ ఏడుదోడ్ల శ్వేతా

నవతెలంగాణ- నాంపల్లి

అకస్మాత్తుగా గుండెపోటుకు గురైనప్పుడు ప్రాణాలను కాపాడటానికి చేయవలసిన సిపిఆర్ (కార్డియో పల్మోనరి రిసక్సిటేషన్) పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని నాంపల్లి ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేత రవీందర్ రెడ్డి అన్నారు. గురువారం నాంపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన సిపిఆర్ పై అవగాహన కార్యక్రమానికి ఎంపీపీ ముఖ్యఅతిథిగా పాల్గొని సి పి ఆర్ ఎలా చేయాలో నేర్చుకొని మాట్లా డారు. మనదేశంలో ఈ మధ్యకాలంలో గుండెపోటుతో చనిపోయేవారి శాతం ఎక్కువగా ఉందని దాన్ని అరికట్టడానికి సిపిఆర్ సరి అయిన మార్గమని అన్నారు. గుండెపోటు వచ్చిన వెంటనే సి పి ఆర్ చేస్తే మనిషి బ్రతికే అవకాశాలు చాలా ఎక్కువగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శేషు కుమార్, వైద్యాధికారి సయ్యద్ ఇక్బాల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పాలకులపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత

- ప్రజల నుంచి గ్రామ గ్రామాన సీపీఐకి అపూర్వ స్పందన

నవతెలంగాణ- దేవరకొండ



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుకై నల్గొండ జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం, పెండింగ్ ప్రాజెక్టుల సాధన కోసం ఏప్రిల్ 16 నుంచి మే 3వ తేదీ వరకు దేవరకొండ నియోజకవర్గం వ్యాప్తంగా సీపీఐ నిర్వహించిన ఇంటింటికి ప్రచార కార్యక్రమం గ్రామ గ్రామాన ప్రజల నుంచి అపూర్వ స్పందన వచ్చిందని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్ల నర్సింహారెడ్డి అన్నారు. గురువారం స్థానిక పర్వత రెడ్డి భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు ప్రజలకు పాలకులు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని పేర్కొన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే ప్రతి పేదవారి కుటుంబంలో 15 లక్షల అకౌంట్లో వేస్తానని హామీ ఇచ్చిన ప్రధాని నేటికీ అమలు చేయలేదని ఆరోపించారు. పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు పెంచారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం నేటికీ ప్రారంభించలేదని ఆరోపించారు. ఈ సమావేశంలో గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్ ,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండీ మైనుద్దీన్,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు,సిపిఐ పట్టణ కార్యదర్శి జూలూరు వెంకట్రాములు,గంగిడి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ- చిట్యాల టౌన్

ది లారీ ఓనర్స్ అసోసియేషన్ చిట్యాల నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా జమాండ్ల శ్రీనివాసరెడ్డి, అధ్యక్షులుగా జిగిని బిక్షం రెడ్డి, ఉపాధ్యక్షులు పంతంగి శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బొడ్డు



లింగయ్య గౌడ్, కోశాధికారి జమాండ్ల నర్సిరెడ్డి, సహాయ కార్యదర్శి అక్రమ్, కార్యవర్గ సభ్యులు బొడ్డు శంకర్ గౌడ్ ,ఊసయ్య, వనం సంజీవ ,ఆవుల మల్లేష్ యాదవ్ ,నల్ల మల్లారెడ్డి ,చిట్యాల అమరేందర్ కుమార్, రావుల చిన్న మల్లారెడ్డి ,రావుల కర్ణాకర్ రెడ్డి, ఉయ్యాల వెంకన్న గౌడ్, తదితరులను ఎన్నుకున్నారు.

వర్షాకాలానికి ముందస్తు చర్యలు

- పట్టణ ప్రజలు సహకరించాలి
- వార్డు ఆఫీసర్ల సమావేశంలో మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ. రమణ చారి

నవతెలంగాణ- నల్లగొండ



రాబోయే వర్షాకాలానికి ఎలాంటి ప్రాణ, నష్టాలు జరగకుండా ముందస్తు చర్యలను చేపట్టనున్నట్లు మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ.రమణాచారి తెలిపారు. ప్రజలు కూడా ఇందుకు సహకారం చేయాలని విజ్ఞప్తి చేశారు. గురువారం నల్లగొండ మున్సిపల్ కార్యాలయంలో ఇంజనీరింగ్ శాఖ, వివిధ వార్డ్ అధికారులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రాబోయే వర్షాకాలానికి ముందస్తుగా చేపట్టాల్సిన చర్యలపై పలు సూచనలు చేసింది. అందులో భాగంగానే గురువారం సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేసినట్లు పేర్కొన్నారు. పట్టణంలో ఉన్న రెండు మీటర్ల లోపు, ఆపై ఉన్న కాలువలకు సంబంధించి ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనే విషయంపై చర్చించారు. అదేవిధంగా నీటి కుంటలు, కూలిపోయే అందుకు సిద్ధంగా ఉన్న నిర్మాణాలను తొలగింపు, నిర్మానుష ప్రాంతాలు, అభివృద్ధి పనులు జరుగుతున్న ప్రాంతాలలో సూచిక బోర్డులో ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ప్రైవేటు వ్యక్తులు, మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో వేసిన బోర్లు ఫెయిల్ అయిన సందర్భంలో వాటిని వెంటనే మూసివేయాలని, కల్వర్టులు ఉన్న ప్రాంతాలలో భారీకెడ్లు ఏర్పాటు చేయాలని, డిజాస్టర్, ఎమర్జెన్సీ టీంల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వచ్చే వర్షాకాలంలో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. అపార్ట్మెంట్లో ఉన్నవారికి నోటీసులు ఇచ్చి డివాటర్లేషన్ ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, అంతేకాకుండా దోమల నివారణకు కూడా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ మసాజ్ హైమద్, డీఈలు , ఈఈ, లు, వార్డ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జేపీఎస్‌లను వెంటనే క్రమబద్ధీకరించాలి



- ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

జూనియర్, ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే క్రమబద్ధీకరించాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ%శీ% జేపీఎస్ లకు గతంలో ఇచ్చిన హామీ మేరకు నాలుగు సంవత్సరాలు సర్వీసు ను పూర్తి చేసుకున్న జేపీఎస్ లు అందరిని క్రమబద్ధీకరించాలన్నారు. ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని కోరుతూ జేపీఎస్ లు గురువారం జిల్లా కలెక్టరేట్ ఎదుట రంగోలి ముగ్గులతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ఐద్వా తరపున తమ మద్దతు తెలియజేస్తూ అనంతరం మాట్లాడారు. గత నెల 11వ తేదీ నాటికి నాలుగు సంవత్సరాల ప్రొబేషనరీ కాలం పూర్తి అయినప్పటికీ వారిని క్రమబద్ధీకరించకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వహిస్తుందని ఆరోపించారు. నాలుగు సంవత్సరాల కాలంలో సుమారు 42 మంది జేపీఎస్ లు విధి నిర్వహణలో మరణించారని, వారికి ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయ, సహకారాలు నేటికీ అందలేదని ఆవేదన చెందారు. రెగ్యులరైజేషన్ చేయకుండా ప్రభుత్వం వెట్టి చాకిరి చేపిస్తుందని మండిపడ్డారు. జేపీఎస్ లు ఎంతో నిబద్ధతతో పనిచేసి తెలంగాణ రాష్ట్రానికి 71 అవార్డులను తీసుకువచ్చారని గుర్తు చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి వారి ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని, విధినిర్వహణలో మరణించిన వారికి 50 లక్షలు, ప్రమాదాలకు గురైన వారికి 20 లక్షల ఎక్స్ గ్రేషియా తక్షణం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షలకు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ మద్దతును తెలిపారు. ఈ దీక్షలో పంచాయతీ కార్యదర్శుల నాయకులు టీ. ఉపేందర్, కే. మధు, బి. వెంకన్న, జి. స్వీటీ, కే. శైలజ, సిహెచ్. నాగరాజు, కే. ప్రవీణ్, కే. క్రాంతి, వేణు, వినయ్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.



18 వ రోజు కొనసాగిన వీవోఏల సమ్మె

నవతెలంగాణ- నాంపల్లి

వివోఎ ల నిరవదిక సమ్మె గురువారం 18 రోజు నాంపల్లి మండల కేంద్రంలో తాహశీల్దార్ కార్యాలయం ముందు కొనసాగింది. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి వీడి చర్చలకు పిలిచి సమస్యలను పరిష్కరించాలని, కనీస వేతనం వివోఏలకు 26 వేలు ఇవ్వాలని, ఆన్లైన్ సేవలను రద్దు చేయాలని, అర్హులైన వాళ్లకు సీసీలుగా ప్రమోషన్లు ఇవ్వాలని, ప్రమాద బీమా 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, సెర్ప్ నుండి గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు ఎస్ కే. సైదా బేగం, ఎస్.కె ఫర్హానా, చంద్రకళ, మమత, సుజాత, జ్యోతి, పుష్పలత, యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు బిర్యాని పంపిణీ

నవతెలంగాణ-మిర్యాలగూడ



కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి జన్మదిన సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ అజారుద్దీన్ ఆధ్వర్యంలో మున్సిపల్ జవాన్ లకు, కార్మికులకు బిర్యానీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ మాట్లాడుతూ నిరంతరం ప్రజా సేవకై తన జీవితం అంకితం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు అందిస్తున్నాడు అని 2024 ఎన్నికలో గెలిపించి అసెంబ్లీ కి పంపించాలని ఆయన అన్నారు.. ఈ కార్యక్రమం నిర్వహించిన అజారుద్దీన్ కి ఆయన అభినందనలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో బిఎల్ఆర్ తనయుడు ఈశ్వర్ రెడ్డి కౌన్సిలర్లు గంధం రామక్రిష్ణ జానీ యూత్ కాంగ్రెస్ నాయకులు బల్గూరి శ్రీనివాస్, వల్ల అశోక్,పర్వేజ్ ఖాన్, చింతకాయల సురేష్ , సతీష్ నాయుడు, భాస్కర్ రెడ్డి,బాలాజీ, ప్రశాంత్ రెడ్డి, ఇమ్రాన్, సోను, భార్గవ్ రెడ్డి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.


అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
3
శుక్రవారం 05 మే 2022

7న ప్రవేశపరీక్ష

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

ఏకలవ్య, ఆదర్శ గురుకుల పాఠశాలలలో విద్యా సంవత్సరం 2023 -24 కు సంబంధించి 6వ తరగతిలో ప్రవేశాలకు ఉమ్మడి నల్లగొండ జిల్లాకు సంబంధించిన విద్యార్థులకు ఈనెల 7న మిర్యాలగూడ అవంతిపురంలోని బాలుర గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో ప్రవేశ పరీక్షను నిర్వహిస్తున్నట్లు ఆర్ సి ఓ కే. లక్ష్మయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 12 వరకు నిర్వహిస్తారని తెలిపారు. అదేవిధంగా 7 నుండి 9వ తరగతి బ్యాక్లాగ్ సీట్ల భర్తీ కోసం మధ్యాహ్నం రెండు గంటల నుండి నాలుగు గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. పరీక్ష రాసే విద్యార్థులు గంట ముందుగా పక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. పరీక్ష రాసే విద్యార్థులు %ఋబుర్ంవం్ వ్శ్రీఖఅస్త్రుఋ. స్ర్శీజ. ఊఅ% ద్వారా హాల్ టికెట్లను పొందాలని సూచించారు.

ఎమ్మెల్యేపై ఆరోపణలు మానుకోవాలి

నవతెలంగాణ- ఆలేరు రూరల్



ఆలేరు శాసనసభ్యురాలు ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పై ఇటీవల కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల అయిలయ్య అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని, ఎమ్మెల్యేపై ఆరోపణలు చేయడం మానుకోవాలని తుర్కుగూడెం సర్పంచ్ శ్రీశైలం అన్నారు. గురువారం మండలంలోని తుర్కుగూడెం గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడారు .ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఆశయ,నరేందర్,ఇంద్రసేన ,ఆంజనేయులు, శంకరయ్య,యకు పండారి తదితరులు పాల్గొన్నారు.

దళిత బంధు అవినీతిపై వెంటనే చర్యలు జరపాలి

- **దళిత బంధుతో సొమ్ము చేసుకున్న దళారులను వెంటనే శిక్షించాలి**
- **అఖిలపక్షాల, ప్రజాసంఘాల నాయకుల డిమాండ్**

నవతెలంగాణ- తిరుమలగిరి



దళితబంధులో జరిగిన అవినీతిపై వెంటనే చర్యలు తీసుకోవాలని అఖిలపక్షాల, ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని తొండ గ్రామంలోని దళిత బంధు బాధితులను అఖిలపక్షాల నాయకులు కలిసి భరోసా కల్పించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం తిరుమలగిరి మండల పైలెట్ ప్రాజెక్టుపరిధిలోని 'తొండ గ్రామంలో పాల ఉత్పత్తి కోసం మినీ డెయిరీ కోసం దరఖాస్తు చేసుకున్న 24 దళిత కుటుంబాల బాధితులు తమకు నాణ్యతలేని మామూలు రేకు షెడ్లు నిర్మించి లక్ష యాభై వేల రూపాయలు మీ అకౌంట్లో కట్ అయ్యాయని, మిగతా రూపాయలకు మీకు గేదెలు కొనుగోలు చేస్తామని చెప్పి, ఆంధ్రప్రదేశ్లోని పశ్చిమగోదావరి జిల్లా తణుకు తీసుకువెళ్లి ఇక్కడి వాతావరణానికి సరిపడని గేదేలను ఒక్కొక్క లబ్ధిదారునికి రెండు నుండి నాలుగు గేదెలను కొనుగోలు చేసిఇచ్చి సదర్ కాంట్రాక్టర్ లబ్ధిదారులకు 8 గేదెలను అందించినట్టుగా సంతకాలు చేయించుకున్నట్టు మిగతా అమౌంట్ మీ అకౌంట్లో వేస్తామని చెప్పి పంపి రెండు నెలలు గడిచినా ఇవ్వలేదని అఖిలపక్షాల నాయకులతో తమ గోడును వెల్లబోసుకున్నారు. తర్వాత కూడా తమకు రావలసిన మిగతా అమౌంట్ కు వేరే యూనిట్లు పెట్టుకుంటామని చెప్పిన వినకుండా.స్థానిక ఎంపీపీ వీరికి ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా లబ్దిదారులకు తీవ్ర అన్యాయం చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి గుడిపాటి నరసయ్య,వైఎస్సార్‌టీపీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఏపూరి సోమన్న,కాంగ్రెస్ పార్టీ నాయకులు జ్ఞాన సుందర్,మహా జన సోషలిస్టు పార్టీఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జి కందుకూరి సోమన్న మాదిగ సందర్శించి బాధితులకు న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామ దళిత బంధు లబ్ధిదారులకు న్యాయబద్ధంగా రావలసిన మిగతా అమౌంట్ కు వేరే యూనిట్లు పెట్టుకోవడానికి జిల్లా అధికార యంత్రాంగం చొరవ తీసుకొని వారికి అవకాశం కల్పించాలని లబ్ధిదారులను భయాందోళన గురిచేస్తున్న స్థానిక ఎంపీపీ. జోక్యంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఆ ఈ కార్యక్రమంలో.బీజేపీజిల్లా అధికార ప్రతినిధి దీన్ దయాల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్సోజ్ నరేష్,సిపిఎం మండల నాయకులు కడెం లింగయ్య, సీపీఐ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఎల్లంల యాదగిరి,ఎస్ ఎస్ యు ఐ జిల్లాఅధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు గాదరబోయిన లింగయ్య,ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి బొజ్జ సైదులు,ఎం ఎస్ పి జిల్లా కమిటీ నాయకులు కందుకూరి శ్రీను,.ఎం ఎస్ పి నాయకులు మొల్కపురి రాంబాబుగౌడ్, ఎమ్మార్పీఎస్ నల్గొండ జిల్లా ఇన్చార్జ్ బోడ సునీల్ మాదిగ,కాంగ్రెస్ పార్టీ నాయకులు జుమ్మిలాల్ అఫీజ్,దుప్పటి అబ్బాస్,సిపిఐ నాయకులు శ్రీకాంత్ ఎక్బాల్,సిపిఎం నాయకులు కడారి లింగయ్య,ఎమ్మార్పీఎస్ నాయకులు పోలెపాక దాసు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ పరిజ్ఞానం పొంది ఉండాలి

- **కలెక్టర్ ఎస్. వెంకట్రావ్**

నవతెలంగాణ -సూర్యాపేట కలెక్టరేట్



పరిపాలన సౌలభ్యం లో భాగంగా జిల్లాలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది కంప్యూటర్ పరిజ్ఞానం పొంది ఉండాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ జిల్లా అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టరేట్ లో పనిచేస్తున్న వివిధ విభాగాల పని చేస్తున్న పర్యవేక్షకులకు లాప్ ట్యాప్ లు ఆదనవు కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్ తో కలసి అందచేశారు.ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ రాజేంద్ర కుమార్, ఏఓ శ్రీదేవి, సుదర్శన్ రెడ్డి, చంద్ర శేఖర్, పద్మారావు,హేమమాలిని,శంకరయ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తేళ్లు, పాములు కాటేస్తున్నా..పట్టించునేవారేలేరు..

- **వెంటాడుతున్న వాహనాలు, బ్యాగుల కొరత**

నవతెలంగాణ -మోతే



ఆరుకాలం కష్టించి రైతులు సర్వారం పి ఎస్ సి ఎస్ కేంద్రాలకు వరి ధాన్యాన్ని తరలిస్తే గత వారం రోజు నుండి కురిసిన వర్షాలకు వరి ధాన్యపు రాశు లలో తేళ్లపాములు చేరి కాటేస్తున్న పట్టించుకునే నాధుడు లేడని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. గురువారం మండల పరిధిలోని ఉర్లుగొండ తుమ్మగూడెం ,నేరడ వాయి, గోపతండ, గొల్లగూడెం గ్రామాల్లో సర్వారం పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుకె ఏసిన కొనుగోలు కేంద్రాలను నవతెలంగాణ పరిశీలించింది. ఉర్లుగొండ ధాన్యపు కేంద్రాల్లో ఉన్న రాశులలో రోజులు గడిచి వర్షపు తేమతో తేలు కాటు వేసి రెండు మూడు రోజులు వైద్యాధికారి దగ్గర చికిత్స పొందినట్లు ఆ గ్రామానికి చెందిన లంజపల్లి ఎల్లమ్మ విచార వ్యక్తం చేశారు. అదే కేంద్రంలో కరక్కాయల గూడెం గ్రామానికి చెందిన సత్యనారాయణ రావు రాశిలో పాములు చేరినట్లు రైతులు భయపడుతున్నారు. గోపతండ లో కో ర వెంకన్న తోపాటు మరికొంతమంది గిరిజనులు తడిసి మొలకెత్తిన గింజలను చూయిస్తూ ఆందోళన చెందుతున్నారు వెంకన్న తాను పండించిన 100పుట్ల ధాన్యాన్ని వర్షానికి భయపడి నాలుగుసార్లు తిరిగేసినట్లు చెప్పున్నాడు బ్యాగుల కొరతతో వాహనాల కొరతతో దాన్యపు రాశులను చూయిస్తూ మా పెట్టుబడులు ఎలా పూ డాలని రైతులు విచారం వెలిబుచ్చారు. ఒక్కొక్క రైతు గోసలు వర్ణానతీతంగా ఉన్నాయి పొలాలలో పో సిన రాశులకు వర్షాలకు ఎప్పుడు ఏమైతుందో అని రైతులు ఆందోళన చెందుతున్నారు. వెంటనే వాహనాల కొరత బ్యాగుల కొరత తీర్చి తమను రక్షించాలని అన్నదాతలు అధికారులను వేడుకుంటున్నారు ఆ సంఘం చైర్మెన్ ముప్పాని శ్రీధర్ రెడ్డి అందరి రైతులకు బ్యాగులు ఇచ్చామని కొరత లేదని చెప్పారు.

నిరుద్యోగ నిరసన జంగ్ సైరన్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

నవ తెలంగాణ -సూర్యాపేట కలెక్టరేట్



తెలంగాణకు తొలిసారిగా వస్తున్న ప్రియాంక గాంధీ పర్యటన సందర్భంగా సూర్యాపేట జిల్లా నుండి అత్యధిక సంఖ్యలో కార్యకర్తలు తరలిరావాలని మాజీ ఎమ్మెల్సీ,పిసిసి ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.తెలంగాణలోని నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలపై జరిగే నిరుద్యోగ నిరసన భారీ బహిరంగ సభలో ప్రియాంక గాంధీ తెలంగాణలో ఉద్యోగుల ఇబ్బందులు ఆత్మహత్యలు పేపర్ లీకేజ్ నిరుద్యోగులపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న అంశాలపై ప్రసంగిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు కొప్పుల వేణారెడ్డి, పీసీసీ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బైరు శైలేందర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు కోతి గోపాల్ రెడ్డి, ధారవత్ వీరన్న నాయక్, కందాల వెంకట్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు సయ్యద్ ఖమ్రుద్దిన్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొలగాని బాలు గౌడ్,జిల్లా కార్యదర్శులు రుద్రంగి రవి,నాగుల వాసు, అక్కేనపల్లి జానయ్య, పిడమర్తి మల్లయ్య, జిల్లా అధికార ప్రతినిధి కుందామల్ల శేఖర్,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ వెన్న మధుకర్ రెడ్డి, జిల్లా సేవా దళ్ చీఫ్ ఆలేటి మాణిక్యం, జిల్లా కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ యలగందుల సాయినేత, తదితరులు పాల్గొన్నారు.

చదరంగంఆట పిల్లల్లో మేధా శక్తిని పెంచుతుంది

నవ తెలంగాణ -సూర్యాపేట కలెక్టరేట్



చదరంగం ఆట పిల్లలలో శ్రద్ధ, ఆసక్తిని, మేదా శక్తిని పెంచుతాయని బిఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు, జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి క్రపాకర్ అన్నారు. పట్టణకేంద్రంలోని విద్యానగర్ 45 వ వార్డు గండూరి రామస్వామి ఉచిత వాటర్ ప్లాంట్ నందు వేసవి సెలవులలో ప్రతి రోజు ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు అందించే ఉచిత శిక్షణను ఆయన గురువారం ఉదయం ప్రారంభించారు. విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి సూర్యాపేట పట్టణంలో పిల్లల కోసం పార్క్ లు, జిమ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారని, మంత్రి జగదీష్ రెడ్డి స్ఫూర్తితో విద్యానగర్ లో చెస్ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి, శిక్షకులు సతీష్ కుమార్, రవ్వ రాంబాబు, ప్రభాకార చారి, కుక్కడపు సాలయ్య, భిక్షం, సందీప్, కళ్యాణ్, ఆర్వూర్ల రాము తదితరులు పాల్గొన్నారు.

వేనేపల్లి నరసింహారావుమృతి బాధాకరం

నవతెలంగాణ-.చిలుకూరు

వేనేపల్లి నరసింహారావు మృతి బాధాకరమని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. గురువారం మండలంలోని కొండాపురం గ్రామ సర్పంచ్ వేనేపల్లి సుగుణమ్మ భర్త నరసింహారావు మృతి చెందిన సందర్భంగా ఆయన భౌతిక ఆయన సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరసింహారావు మృతి కొండాపురం గ్రామ ప్రజలకు తీరని లోటు అన్నారు. నరసింహారావు కుటుంబానికి తన ప్రగాఢ సంతాపం తెలిపారు. నరసింహారావు కుటుంబానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలందిస్తామన్నారు ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు వేనేపల్లి వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కొండ సైదయ్య, బేతవోలు పీఏసీఎస్‌చైర్మెన్ భాష్యం సైదులు, గ్రామ ఉపసర్పంచ్ యాదాల వీరస్వామి ,బజ్జూరి వెంకటరెడ్డి, తాళ్లూరి శ్రీను, అక్కినపల్లి జానకి, రామాచారి ,కమతం కొండలు, బాదే లింగయ్య, పల్లా రంగయ్య ,బుడిగం రామారావు ,తదితరులు పాల్గొన్నారు.



వైద్య శిబిరానికి విశేష స్పందన

నవతెలంగాణ -పాలకీడు

మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ బొత్తలపాలెంలో ఆర్యవైశ్య సంఘం సభ్యుడు గజ్వేల్లి నరసింహారావు, ఆధ్వర్యంలో నార్కెట్ పల్లి కామినేని హాస్పిటల్ వాళ్ళు నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. వందమందికి పైగా పరిసర గ్రామాల ప్రజలు శిబిరంలో వివిధ రకాల ఆరోగ్య సమస్యలపై వైద్యులను సంప్రదించారు. వైద్యులు లోహిత్ కుమార్ (జనరల్ ఫిజీషియన్), విక్రమ్(ఆర్థోపెడిక్), ప్రశాంతి(ఆప్తమాలజిస్ట్) పిఆర్వోలు చంద్రశేఖర్, జానయ్య లు రోగుల సమస్యలకు సూచనలు సలహాలు అందించారు. గ్రామంలోని ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు జ్యోతి, సుకన్య లు గ్రామంలో ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి సమాచారం అందించి సహకరించారు. గ్రామంలో శిబిరాన్ని ఏర్పాటు చేయడం పట్ల పట్ల గ్రామ సర్పంచ్ వీరారెడ్డి పాలకవర్గం వైద్యులను అభినందించారు.

నాభిశిల ప్రతిష్ఠాపనలో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-పెన్ పహాడ్

మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో నిర్వహించిన నాభిశిల(బొడ్రాయి) ప్రతిష్ఠ మహోత్సవం, అభయాంజనేయ ధ్వజ స్థంభం, గణపతి ఒంటె వాహన ప్రతిష్ఠా మహోత్సవంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ వట్టె జానయ్య యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, ఎంపీటీసీ జూలకంటి వెంకటరెడ్డి, పోలేబోయిన నర్సయ్య యాదవ్, వెన్న గోపిరెడ్డి, గుర్రం అమృత రెడ్డి , బిఆర్ఎస్ మండల బీసీ సెల్ అధ్యక్షులు ఆవుల అంజయ్యయాదవ్, ఉపసర్పంచ్ గోపి, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు కీర్తి వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల వినూత్న నిరసన



నవతెలంగాణ -చివ్వేంల

మండల కేంద్రంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నిరవధిక సమ్మె 7వ రోజు కు చేరుకుంది. సమ్మెలో భాగంగా గురువారం వినూత్న%శీ%గా ముగ్గులు వేసి నిరసన తెలియజేశారు. మండల కార్యదర్శులు మరియు మండలం లోని మల్టీ పర్పస్ వర్కర్స్ యూనియన్ తరపున వంట వార్పు కార్యక్రమం చేసి సంఘీభావం తెలిపారు .ఈ కార్యక్రమం లో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు రజినీ,పర్వీన్,రమణ, గౌతమి,కారుణ్య,స్రవంతి,కవిత,బక్కయ్య, అశోక్, శ్రీకాంత్, మల్లయ్య, అరవింద్, పవన్, మల్టీపర్పస్ వర్కర్స్ సాగర్,రాంబాబు, జాని,పూలమ్మ,పిచ్చమ్మ ఈరమ్మ,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : మండల కేంద్రంలోతుంగతుర్తి నియోజకవర్గ స్థాయి జూనియర్ ,అవుట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల ను రెగ్యులర్ చేయాలని చేపట్టిన సమ్మెలో భాగంగా గురువవారం 7వ రోజు మండలకేంద్రంలోని చౌరస్తానందు బతుకమ్మ ఆడ,మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ఉపాధ్యక్షుడు డి నవీన్ రెడ్డి, జనరల్ సెక్రెటరీనాగరాజు, నాగారం మండల అధ్యక్షుడు అరుణ్, నూతనకల్ మండల అధ్యక్షుడు గంగరాజు, మద్దిరాల మండల అధ్యక్షుడు మహేష్, తుంగతుర్తి



మండల అధ్యక్షుడు జగదీష్, తిరుమలగిరి మండల అధ్యక్షుడు రాజు, మహిళా కార్యదర్శిలు సరళ, జ్యోతి, భవాని, కావ్య ,మహాలక్ష్మి మంగమ్మ ఉమా, తేజశ్రీ, పుష్ప, రమేష్ ,తరుణ్ ,శోభన్, నెహ్రూ, రాజు తదితరులు పాల్గొన్నారు.

హుజూర్ నగర్ : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేయాలని చేపట్టిన సమ్మె గురువారం కొనసాగింది. అడాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. స్థానిక ఏందిరా సెంటర్ నుండి ర్యాలీ నిర్వహించారు .2018 నోటిఫికేషన్ ద్వారా ఎంపికైన జూనియర్ పంచాయతీ కార్యదర్శులను అవుట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శి క్రమబద్ధీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల జేఏసీ నాయకులు బండారు చంటి నాగమణి ఉమా జి నరేందర్ రెడ్డి గీత నరసింహ సరేష్ నాగేంద్రబాబు మోతిలాల్ వినయ్ కుమార్ సైదా నాయక్ జై సన్ రాజు లక్ష్మణ్ బాలాజీ ,తదితరులు పాల్గొన్నారు.



గంగమ్మ సన్నిధిలోఎంపీపీ గోపాల్ నాయక్

నవతెలంగాణ- పాలకీడు

గురువారం మండలంలోని నాగిరెడ్డి గూడెంలో నూతన గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టలో గురువారం ఎంపీపీ భూక్యా గోపాల్ నాయక్ , ఎంపీటీసీ మీసాల ఉపేందర్, సజ్జాపురం తండా సర్పంచ్ మాలోత్ మోతిలాల్ నాయక్‌లతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సంద్రా వెంకన్న,సైదిరెడ్డి,వెంకట్ రెడ్డి,రవీందర్ రెడ్డి, కేశవ్ రెడ్డి,కోటిరెడ్డి,నరసింహ, సైదులు,శ్రీను,అజయ్,మట్టపల్లి, రవి,నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీని ఆకస్మికంగా సందర్శించిన ప్రత్యేక అధికారి

- **రికార్డుల పరిశీలన**

నవతెలంగాణ -అర్వపల్లి



మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామ పంచాయతీని మండల ప్రత్యేక అధికారి రామారావు నాయక్ గురువారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. రికార్డులను, డ్రెయినేజీలను పరిశీలించి పారిశుధ్య సమస్య లేకుండా చూడాలన్నారు. మంచినీటి సమస్యలునాయని అడిగి తెలుసుకున్నారు. నర్సరీని పరిశీలించి మొక్కల పెంపకం పై శ్రద్ధ వహించాలన్నారు. చనిపోయిన మొక్కల స్థానంలో కొత్తవి పెంచాలని సూచించారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి శశిధర్ రెడ్డి సీనియర్ అసిస్టెంట్ నరసింహారాజు, సర్పంచ్ దానం సుజాత యాదగిరి, బిల్ కలెక్టర్ రవి తదితరులు ఉన్నారు

బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుని జన్మదిన వేడుకలు

నవతెలంగాణ- మోతే



మండల కేంద్రముతో పాటు రాఘవపురం ఎక్స్ రోడ్డు ఉర్లుగొండ మామిండ్లగూడెం రాంపురం తండా గ్రామాల్లో బి ఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు గౌడ జనాకుల పోరాట సమితి నియోజకవర్గ అధ్యక్షులు కారింగుల శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు, బంధువులు కేక్ కట్ చేసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల పోరం అధ్యక్షులు కాంపాటి వెంకన్న జిల్లా నాయకులు ఏలూరు వెంకటేశ్వరరావు గౌడ జనాక్కుల పోరాట సమితి అధ్యక్షులు మామిడి సీతారాములు, కార్యదర్శి కేసాని వెంకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ అయితపోయిన జగన్,విభాలపురం ఎంపీటీసీ కవిత మహేందర్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు సాధ్యా అంబాల వీరస్వామి, ఖమ్మంపాటి సతీష్ ,ఖమ్మంపాటి రవీందర్ , రామన్న ,వెంకటనారాయణ ,రామ్మూర్తి పాల్గొన్నారు.



బీఆర్ఎస్ హయాంలోనే కులవృత్తులకు అధిక ప్రాధాన్యం

- **జిల్లా నాయకురాలు గార్లపాటి స్వర్ణ**

నవతెలంగాణ-పెన్ పహాడ్

బీఆర్ఎస్ హయాంలో కుల వృత్తులకు అధిక ప్రాధాన్యం కల్పిస్తుందని ఆ పార్టీ జిల్లా నాయకురాలు గార్లపాటి స్వర్ణ అన్నారు. మండల పరిధిలోని లింగాల గ్రామంలో గీత కార్మికులకు ప్రమాదబీమా పథకాన్ని అమలుపరిచినందుకు కృతజ్ఞతగా కల్లుగీత కార్మికులు సీఎం కేసీఆర్, మంత్రులు జగదీష్ రెడ్డి , మంత్రి శ్రీనివాస్ గౌడ్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అన్ని వర్గాలకు న్యాయం చేకూరిందన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ నాయకులు మామిడి కృష్ణయ్యగౌడ్, గుండు మనిదీప్ గౌడ్, సతీష్ గౌడ్, మాజీ ఎంపీపీ రామాంజమ్మశ్రీనివాస్, మెహబూబ్‌ఆలి, బిఆర్ఎస్ మండల కార్మిక విభాగం అధ్యక్షులు రణపంగ సైదులు, రణపంగ నర్సయ్య, గౌడ కులస్తులు, తదితరులు పాల్గొన్నారు.

చికాగో అమరవీరుల స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి



నవతెలంగాణ- చివ్వెంల

చికాగో అమరవీరుల స్ఫూర్తితో పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఎం మండల కార్యదర్శి బచ్చలకూర రామ్ చరణ్ పిలుపునిచ్చారు. గురువారం మేడే వారోత్సవాల్లో భాగంగా సిపిఎం జెండాను మండలం పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1886వ సంవత్సరంలో చికాగో నగరంలో 18 గంటల పని విధానాన్ని వ్యతిరేకిస్తూ 8 గంటల పని విధానం కావాలని నాడు చికాగో వీరులు చేసిన పోరాటం ఫలితంగా కార్మిక వర్గానికి అనేక హక్కులు సాధించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు పాల మల్లయ్య ,శాఖ కార్యదర్శి జటంగి వెంకన్న యాదవ్ ,నాయకులు నా రెడ్డి వెంకట్ రెడ్డి, సూదగాని లింగయ్య, వీరయ్య ,బల్కూరి వెంకన్న, మల్సూర్ పాల్గొన్నారు.

దేవరకొండ సీఐగా శంకర్



నవతెలంగాణ దేవరకొండ

దేవరకొండ సీఐగా ఎం. శంకర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు .దేవరకొండ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ గా పనిచేస్తున్న శ్రీనివాస్ కొండమల్లేపల్లి కి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో రాచకొండ కమిషనరేట్ లో పనిచేస్తున్న శంకర్ దేవరకొండ ఎస్ హెచ్ ఓ గా బదిలీ అయ్యారు. అయితే గత నెల రోజుల నుండి దేవరకొండ ఎస్ హెచ్ ఓ గా రావడానికి ఎవరు ముందుకు రావడంలేదని వార్తలు కూడా వచ్చాయి. కొండమల్లేపల్లి సిఐ శ్రీనివాసులు ఇన్చార్జిగా వ్యవహరించారు. సీఐగా బాధ్యతలు చేపట్టిన శంకర్ మాట్లాడుతూ శాంతి భద్రతలను కాపాడేందుకు, ట్రాఫిక్ సమస్య పరిష్కారం, కొరకు ప్రజలు సహకరించాలని కోరారు.

6న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి

నవతెలంగాణ- ఆలేరుటౌన్

రైల్వే గేట్ అండర్ పాస్ నిర్మాణ పనులు వెంటనే చేపట్టి, పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 6న బీజేపీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించనున్నట్టు ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు బి.జహంగీర్ తెలిపారు. అండర్‌పాస్‌నిర్మాణం చేపట్టాలని చేపట్టిన దీక్షలు గురువారం 35వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యకర్తలు ,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేత

నవతెలంగాణ- రాజాపేట



రాజాపేట మండలంలోని, దూది వెంకటపురం గ్రామంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు జెడ్పీటీసీ చామకూర గోపాల్ గౌడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నక్కిర్త కనకరాజు, గోపగాని శ్రీనాథ్, నేరెళ్ల మల్లేశం, నడిమింటి కనకయ్య, ఒంకల స్వామి, నడిమింటి బలరాం, లబ్ధిదారులు వస్పరి రవి ,శిఖ వెంకటేష్, గాదె సరిత, నీల మధుసూదన్ ,ఇంజా అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

జూనియర్‌పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్‌చేయాలి



నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

జూనియర్ పంచాయతీ కార్యదర్శులు వెంటనే రెగ్యులర్ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నర్సింహులు డిమాండ్ చేశారు. యాదగిరిగుట్ట ఎంపీడీవో కార్యాలయం చేపట్టిన సమ్మె గురువారం 7వ రోజు కొనసాగింది. సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. జేపీఎస్‌ల నాలుగేళ్ల ప్రొహిబిషనరీ కాలం ముగిసినందున వెంటనే రెగ్యులర్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి బబ్బురి పోశెట్టి, పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షులు వెంకటరమణ, ఉపాధ్యక్షుడు రామచంద్ర, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఎం నరేష్, ఈ ఉపేష్, ఏ సిద్దులు, కే రాజేష్, వి అనురాధ, బి రాజు, కే పద్మ పి గణేశు, జి సుజాత, జి శ్రావణ్, ఏ దివ్య తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : జూనియర్, అవుట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను వెంటనే పరిష్కరించాలనిచేపట్టిన సమ్మె గురువారం 7వ రోజు కొనసాగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షుడు



బోయిన వెంకటేష్ ,మండల కమిటీ అధ్యక్షుడు కే అమరేందర్ ,జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ మమత , బి సుభాష్ గౌరవ అధ్యక్షులు కె నరేష్ ఉపాధ్యక్షులు ఏ లక్ష్మి, ఎస్ జ్యోతిర్మయి, జాయింట్ సెక్రెటరీ, గంగారాం , కన్వీనర్ శ్రీశైలం, ట్రెజరర్ సిహెచ్ సతీష్ , సోషల్ మీడియా కన్వీనర్ చంద్రశేఖర్ రెడ్డి , పంచాయతీ కార్యదర్శులు ఎస్ కే పర్వీన్, ఆర్ సునీత, ఎన్ వినయ్, ఏ దశరథ, బి శ్రీనివాస్, ఎండి రఫీ ,ఎ ఊషయ్య, ఎండి మెహబూబ్ తదితరులు పాల్గొన్నారు.



ఆలేరు రూరల్ : మండలంలోని పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె గురువారం 7వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ముగ్గులు వేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లు రాహుల్ రెడ్డి,మహేందర్,మలేష్,స్వప్న,మినా శ్రీకాంత్ రెడ్డి,కనకరాజు,ఇందిరా,సర్వర్ నాయక్,శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

49 రోజులు...600 కిలోమీటర్లు పూర్తయిన భట్టి పాదయాత్ర

- కుంభం ఆధ్వర్యంలో భువనగిరిలో కేక్ కటింగ్
- రైతుల పట్ల మానవత్వం చూపాలని మార్కెట్ సెక్రెటరీ పై సీఎల్పీ నేత భట్టి ఆగ్రహం



నవతెలంగాణ -భువనగిరి/భువనగిరిరూరల్

భువనగిరి మండలం బస్వా పురం గ్రామం నుంచి మొదలైన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర గురువారం భువనగిరిలోని ఇందిరమ్మ కాలనీకి చేరుకుంది. సీఎల్పీత బట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 49వ రోజు గురువారం నాటికి 600 కిలోమీటర్లు పూర్తి చేసుకున్నది. భువనగిరి పట్టణ శివారులోని హుస్నేనాబాద్ వద్ద నేషనల్ ఫిషర్స్ మ్యాన్ సెక్రెటరీ బుజ్జి శత్రురావు ఆధ్వర్యంలో హైదరాబాద్ నుంచి కాంగ్రెస్ శ్రేణులు తరలివచ్చి భట్టి విక్రమార్కకు భారీ గజమాల వేసి గదను బహూకరించి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా భువనగిరిలో అంబేద్కర్ చౌరస్తా ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ వద్ద డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి భట్టి విక్రమార్క సమక్షంలో కేక్ కట్ చేసి అభినందనలు తెలిపారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు భువనగిరిలో పీసీసీ జనరల్ సెక్రెటరీ పోత్నక్ ప్రమోద్ కుమార్, పీసీసీ సభ్యులు తంగేళ్లపల్లి రవికుమార్, మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్, నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బిస్కుంట్ల సత్యనారాయణ తదితరులు ఇందిరమ్మ కాలనీ వద్ద భట్టి విక్రమార్క పాదయాత్రకు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన కార్నర్ మీటింగ్ కు ముందు పట్టణంలో స్టేడియం నుంచి కిసాన్ నగర్, టాగూర్ రోడ్, గంజ్, ఎమ్మార్వో ఆఫీస్, ఆర్ బి నగర్, వీరభద్ర షాపింగ్ కాంప్లెక్స్ మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.

మార్కెట్ కార్యదర్శి పై ఆగ్రహం....

బస్వాపురం నుంచి భువనగిరి పట్టణానికి భట్టి విక్రమార్క పాదయాత్ర వస్తుండగా నూతన మార్కెట్ యార్డ్ వద్ద రైతులు ఎదురొచ్చి కల్లాల నుంచి ధాన్యం తీసుకురాగా మార్కెట్లోకి రాకుండా అధికారులు గేటు పెట్టి తాళం వేశారని భట్టి విక్రమార్కకు బోరున విలపిస్తూ చెప్పారు. రైతుల బాధలు విన్న తర్వాత చెల్లించి పోయిన భట్టి విక్రమార్క మార్కెట్ యార్డు గేటు తాళాలు తెరిపించి సెక్రెటరీ అచ్యుత రావు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఉన్నది ఎవరికోసమని, రైతుల కోసం కట్టిన మార్కెట్ యార్డులోకి రైతులను రానివ్వకుండా గేటుకు తాళాలు పెట్టడం ఏంటి అంటూ సెక్రెటరీ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న పట్ల మానవత్వం చూపకుండా కరకశంగ వ్యవహరించడం మానవత్వం అనిపించుకోదని, మీరు సిన్సియర్ అధికారి అయి ఉండవచ్చు కానీ హ్యూమన్ టచ్ లేకపోతే ఎట్లా అంటూ మందలించారు. రైతుల ధాన్యం మొత్తం మార్కెట్ యార్డులో పెట్టుకుంటారని, ఎలాంటి ఆంక్షలు విధించకుండా రైతులకు సహకరించాలని సూచించారు. ఆ తర్వాత రైతులతో మాట్లాడి గిట్టుబాటు ధర, తరుగు కొడుతున్న విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ తో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తానని అక్కడ ఉన్న రైతులకు భరోసా ఇచ్చారు. నృసింహసాగర్ (బస్వాపురం) ప్రాజెక్టు ముంపులో ఇండ్లు కోల్పోయిన బీఎన్ తిమ్మాపురం వాసులకు కేటాయించిన ఇంటి స్థలాలను భట్టి విక్రమార్క పరిశీలించారు. ఇళ్ల స్థలాలు కేటాయించారని ఇప్పటివరకు పట్టాలు కేటాయించలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. మల్లన్న సాగర్ కొండపోచమ్మ రిజర్వాయర్లు ఇండ్లు కోల్పోయినటువంటి వారికి 12 లక్షల ఇచ్చినటువంటి ప్రభుత్వం ఇక్కడ మాత్రం ఏడు లక్షల ఇస్తున్నదని, 12 లక్షలు ఇవ్వమని కోరితే వేధింపులకు గురి చేస్తున్నారని మాజీ ఎంపీటీసీ ఆయనకు వివరించారు. నిర్వాసితులకు ఇచ్చే పరిహారం పునరావసం కింద కల్పించే సౌకర్యాల గురించి అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప ఈ ప్రభుత్వం లో ఇందిరమ్మ కాలనీ ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ సీఎల్పీ నేతకు వివరించారు. మౌలిక వసతులు లేకపోవడంతో కాలనీవాసులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. బస్వాపురం గ్రామంలో గ్రామపంచాయతీ కార్మికులు తమకు ప్రభుత్వం కనీస వేతనం 21వేల రూపాయలు ఇచ్చే విధంగా అసెంబ్లీలో కొట్లాడాలని వినతిపత్రం అందజేశారు.

ఆలేరు పట్టణంలో ఇటీవల కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో అవకతవకలు జరిగాయని, ఎమ్మెల్యే సునీత ఒత్తిడి మేరకు అధికారులు అర్ధరాత్రి డ్రా తీసి టిఆర్ఎస్ కార్యకర్తలకు ఇచ్చారని సమంత రెడ్డి ఆధ్వర్యంలో మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి భట్టి విక్రమార్కకు వినతి పత్రం అందజేశారు. బస్వాపురం రిజర్వాయర్, రీజినల్ రింగ్ రోడ్ లో తనకున్న 15 ఎకరాల పొలాన్ని అధికారులు బలవంతంగా గుంజుకుంటున్నారని, ఉన్న భూమి అంతా పోతే నేను ఎట్లా బతకాలని రైతు శేఖర్ భట్టి విక్రమార్కను కలిసి కన్నీరు మున్నీరుగా విలపించారు. రంగారెడ్డి జిల్లాలో కొనసాగే పీపుల్స్ మార్చ్ పాదయాత్ర రూట్ మ్యాప్ పై సీఎల్పీ నేత భట్టి విక్రమార్కను భువనగిరి స్టేడియంలో కలిసి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ నాయకులు చర్చించారు. ఈనెల 8న సరూర్‌నగర్ స్టేడియంలో ప్రియాంక గాంధీ బహిరంగ సభ ఉన్న నేపథ్యంలో రూట్ మ్యాప్ ను అందుకు అనుగుణంగా డిజైన్ చేశారు. బహిరంగ సభ అనంతరం ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో పాదయాత్ర కొనసాగించాలని అందుకు తగిన ఏర్పాట్లు చేస్తామని పీసీసీ జనరల్ సెక్రెటరీ మర్రెడ్డి రంగారెడ్డి తెలిపారు.

ముదిరాజ్ డైరీ ,క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ -అడ్డగూడూర్

మండల కేంద్రంలో ఎంఈపీఏ ఆధ్వర్యంలో డైరీ, క్యాలెండర్‌ను గురువారం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి వీరన్న, జిల్లా నాయకులు నారబోయిన వెంకటేశం, మండల అధ్యక్షులు దొంతర బోయిన వెంకన్న, ప్రధాన కార్యదర్శి ముద్దరబోయిన కృష్ణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వంగ వెంకటేష్, ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు దాసరి బాలరాజ్, నాగరాజు, నార బోయిన సుధాకర్, దాసరి కృష్ణ, నూకల నరసింహ, భైరబోయిన మల్లేష్, మాదాస్ రాములు, దాసరి బిక్షం, సొప్పరి శీను, తదితరులు పాల్గొన్నారు.



దేవాలయాలు శ్రద్ధ కేంద్రాలు...

- హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

నవతెలంగాణ- మునుగోడు

దేవాలయాలు ప్రతి ఒక్కరికి శ్రద్ధ కేంద్రాలుగా ఏర్పడతాయని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు. గురువారం మునుగోడు మండలంలోని కోతులారం గ్రామంలో శ్రీ కేదారేశ్వర ఆలయ పునర్నిర్మాణం మహోత్సవంలో ఆయన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తోకలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.దేవాలయాలు అనేది మన ప్రాచీనభారతీయ సంస్కృతిలో భాగమేనని అన్నారు. సమాజంలో ఇల్లు బడి గుడి మానవునికి చాలా ముఖ్యమైనవని పేర్కొన్నారు. జీవితంలో డబ్బు అనేది ప్రధానం కాదని డబ్బు వస్తువు వెళ్తుందని కానీ సంస్కారం మాత్రంప్రధానమైనదన్నారు. దేవాలయాలు వ్యక్తి నిర్మాణ కేంద్రాలుగా పనిచేస్తాయన్నారు. గుడి బడులకురాజకీయాలు లేవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నాగం వర్షిత్ రెడ్డి,ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్,ఆ గ్రామ సర్పంచ్ జాజుల పారిజాత సత్యనారాయణ, కిష్టాపురం ఎంపీటీసీ భీమనపల్లి సైదులు,తాసిల్దార్ కృష్ణారెడ్డి ఎంపీడీవో, విజయభాస్కర్ , బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బండ పురుషోత్తం రెడ్డి, ఈద శరత్ బాబు, బూడిద లింగయ్య యాదవ్, బూడిద మల్లికార్జున్, పానుగంటి విజయ కుమార్,తదితరులు పాల్గొన్నారు.



సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ -వలిగొండ రూరల్

మండల పరిధిలోని పులిగిల్ల గ్రామానికి చెందిన బొడ్డు అనిల్ తండ్రి సత్తయ్యకు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సహకారంతో మంజూరైన రూ.22 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్‌ను గురువారం బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు బుగ్గ మల్లేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీమండల ఉపాధ్యక్షులు పైళ్ల మల్లారెడ్డి, ఎంపీటీసీ బండారు ఎల్లయ్య, ఉప సర్పంచ్ పైళ్ల రవీందర్ రెడ్డి, రైతు కోఆర్డినేటర్ కొలను రాంరెడ్డి గ్రామ నాయకులు బండారి యాదయ్య ,వాకిటి వెంకటరెడ్డి, బొబ్బల శ్రీనివాస్ రెడ్డి, సింగిరెడ్డి వెంకట్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

తరుణ్‌చుగ్‌కు పుష్పగుచ్చం అందజేత

నవతెలంగాణ -ఆలేరు రూరల్



బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి , రాష్ట్ర ఇన్చార్జి తరుణ్ చుగ్‌ను ఆ పార్టీ రాష్ట్ర నాయకులు సుధగాని హరి శంకర్ గౌడ్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో బీజేపీ పార్టీ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.



గొర్రెల పంపిణీ పై అవగాహన

నవతెలంగాణ- ఆలేరు రూరల్

మండలంలోని కొలనుపక గ్రామంలో రైతు వేదికలో గొర్రెల పెంపకం దారుల అభివృద్ధి పథకంపై గురువారం లబ్దిదారులకు అవగాహన కల్పించారు. డాక్టర్ చైతన్య,నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్ వెంకటేష్ రావు హాజరై మాట్లాడుతూ చిన్న వాటా 43750 చెలించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. గతం లో అన్‌లైన్‌లో అప్లై చేసిన వారు లేనట్లయితే వారి నామిని లేదా వారి కుటుంబ సభ్యులు ఎవరైనా అప్లై చేసుకోవచ్చన్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి,గ్రామశాఖ అధ్యక్షుడు బాలయ్య,పిక్క శ్రీనివాస్,రైతులు రమేష్,ఐలయ్య,సోమరాజు కొండల్,తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ- రాజాపేట

రాజపేట మండలంలోని రఘునాథపురం గ్రామంలోపేద కుటుంబానికి చెందిన బత్తిని శామల కూతురికి వివాహానికి స్థానిక ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్ రూ. 5000 ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బింగి రమేష్ నేత,బల్ల యదేష్,కటకం ప్రశాంత్ ,ఎలిగేటి మధు, ఎలిగేటి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు షీల్డ్ బహూకరణ



నవతెలంగాణ- ఆలేరురూరల్

ఆలేరు శాసన సభ్యురాలు, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డిని ఆలేరు మండలంలోని మందనపల్లి గ్రామానికి చెందిన పెయింట్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పంగ కిషన్ గురువారం వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలసి శ్రమశక్తి అవార్డుకు సహకరించిందుకు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం షీల్డ్‌ను బహూకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుల శంకర్,జిల్లా అదేక్షుడు నర్సింగరావు, సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.

మేడే స్ఫూర్తితో కార్మిక వర్గం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలి

నవతెలంగాణ -మునుగోడు



ఎనిమిది గంటల పని విధానం కార్మికుల హక్కుల కోసం ప్రాణాల ర్పించిన మేడే అమరవీరుల స్ఫూర్తితో కార్మిక వర్గం ఉద్యమాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మిర్యాల భరత్ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. మేడే వారోత్సవాలను పురస్కరించుకొని మండలం లోని చల్మెడ గ్రామంలో సీపీఐ(ఎం) , సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఏ చట్టాలు లేని రోజుల్లో కార్మిక వర్గం పోరాడి ఎనిమిది గంటల పని విధానం కొన్ని చట్టబద్ధ సౌకర్యాలు సాధించుకుందని ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఉన్న చట్టాలు మార్చి కార్మిక హక్కులు కాలరాస్తోందన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం తిరగబడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండలం సహాయ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు, ఎట్టయ్య , కొంక రాజయ్య , కొంక శేఖర్ , గాదెపాక శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ స్టడీ సర్కిల్ నల్గొండ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ

నవ తెలంగాణ- భువనగిరి రూరల్

తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులముల స్టడీ సర్కిల్ నల్గొండ ఆధ్వర్యంలో మొదటి బ్యాచ్ ఐదు నెలల ఫౌండేషన్ కోర్స్ ఉచిత శిక్షణ బ్యాంకింగ్, ఆర్‌ఆర్‌బి, ఎస్ఎస్‌సి, స్టడీ సర్వీసెస్ కోసం ఉచిత శిక్షణ కార్యక్రమం 100 మంది అభ్యర్థులకు నిర్వహించనున్నట్లు యాదాద్రి భువనగిరి జిల్లాలో అర్హులైన డిగ్రీ పీజీ పూర్తి చేసిన ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ అభ్యర్థులు ప్రభుత్వ వెబ్సైట్ ఆన్లైన్లో ఏప్రిల్ 28వ తేదీ నుంచి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి అధికారి జయపాల్ రెడ్డి కోరారు. ఆన్‌లైన్ చేసుకునేటకు ఈ నెల14వ తేదీ చివరి తేదీ అన్నారు. 21వ తేదీన ఉదయం 11 గంటలకు మంచి మధ్యాహ్నం 1 గంట వరకు నల్గొండలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమం జూన్ 1వ తేదీ నుంచి అక్టోబర్ 31 వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. పూర్తి వివరాల కోసం 84650 35932 9010895219 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

కొనసాగుతున్న మండల దీక్ష

నవ తెలంగాణ -రాజాపేట

మండలం లోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్ష గురువారం నాటికి 262 రోజుకు చేరుకుంది. దీక్షకి బల్లనరహరి బండరీరాజు శ్యామలభాస్కర్ , కలకుంట్లకొమురయ్య, కటకంనగేష్, కటకంగణేష్, కటకంశివ ,,రచ్చనర్సింహులు, గణపురం నర్సింహులు, లెల్లెపాటిపాపిరెడ్డి మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గాడి పల్లి శ్రవణ్, ఎంపిటిసి రేణుక పెంటయ్య గౌడ్, ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్ ,నరేందర్, సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.

'బీర్లను విమర్శించే స్థాయి మీకు లేదు'



నవతెలంగాణ -ఆలేరు రూరల్

కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్యపై బీఆర్ఎస్ యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు కర్రే వెంకటయ్య చేసిన ఆరోపణలు యూత్‌కాంగ్రెస్ నాయకులు ఊట్కూరి సురేష్ తీవ్రంగా ఖండించారు .గురువారం ఆయన స్థానికంగా విలేకర్లతో మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలో జరుగుతున్న పీపుల్స్ మార్చ్ పాదయాత్ర జనం భారీగా తరలివచ్చి హారతులు పడుతుండడంతో ప్రతి సభ సక్సెస్ కావడంతో ఓర్వలేక వెంకటయ్య మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారన్నారు. యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం అవమానించడం బీఆర్ఎస్ తప్పుడు విధానమన్నారు ఇకనైనా నోరు అదుపులో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ గురించి, బీర్ల ఐలయ్య గురించి మాట్లాడాలన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ రాష్ట్ర సమావేశానికి హాజరైన మాజీ ఎంపీ బూర, హరిశంకర్

ఆలేరుటౌన్ :హైదరాబాద్,నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ ముఖ్య నేతల సమావేశం జరగగా, భువనగిరి మాజీ పార్లమెంటు సభ్యులు బూర నర్సయ్య గౌడ్ ,ఆ పార్టీ రాష్ట్ర నాయకులు, సుధా గాని ఫౌండేషన్ చైర్మెన్ సుదగాని హరిశంకర్ గౌడ్ హాజరై సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సమావేశంలో ఓబీసీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు అలె భాస్కర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్ , గడీల శ్రీకాంత్ గౌడ్, గ్యారసాని వెంకటేష్, తొలుపునూరి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



బట్టి విక్రమార్క పాదయాత్ర కాంగ్రెస్ పార్టీకి జీవం పోసేనా?

- బయటపడిన గ్రూపు విభేదాలు

నవతెలంగాణ- ఆలేరుటౌన్



2024 అసెంబ్లీ ఎన్నికలలో ఎలాగైనా కాంగ్రెస్ పార్టీని, అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, సీఎల్పీ రాష్ట్ర నాయకులు, మధిర శాసనసభ్యులు బట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్రపై చర్చ జరుగుతుంది. భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్ర ఆలేరు నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు కొంతమేర ఉత్తేజం కల్పించినప్పటికీ ఈ ఊపు శాసనసభ ఎన్నికల వరకు ఉండేనా అని ప్రజలు , రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు.

అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు చేపట్టిన పాదయాత్రలో బీఆర్ఎస్, బీజేపీల వైఫల్యాలను ఎండగడుతూ ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో తోపాటు, నియోజకవర్గంలోని రాజపేట, యాదగిరిగుట్ట మండలాలలో స్థానిక శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ప్రజలను పట్టించుకోవడంలో వైఫల్యం చెందారని ప్రచారం చేపట్టారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ఏప్రిల్ 30న ఆలేరు నియోజకవర్గంలోని మండలంలోని పెంబర్తి కమాన్ వద్ద చేరుకుంది. రైల్వే గేట్ ఆవరణలో ఆలేరు మాజీ శాసనసభ్యులు జిల్లా జెడ్పి ఫ్లోర్ లీడర్ డాక్టర్ కుడుదుల నగేష్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు బండ్రు శోభారాణి, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,

టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శిలు జనగామ ఉపేందర్ రెడ్డి, బీర్ల ఐలయ్యలు, పీసీసీ సభ్యులు తంగేళ్ల రవికుమార్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మా వెంకటస్వామి స్థానిక మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అదే రోజు రాత్రి పట్టణంలోని ఎస్ కన్వెన్షన్ లో బాస చేశారు . ఒకటో తేదీన మేడే ఉత్సవాలలో ఆలేరులో పాల్గొన్నారు. వివిధ వర్గాల ప్రజలను కలుస్తూ ఆలేరు నియోజకవర్గంలో మూడు రోజులపాటు బట్టి విక్రమార్క పాదయాత్ర , ఆలేరు రాజపేట యాదగిరిగుట్ట మండలాలను కలుపుతూ కొనసాగింది. ముఖ్యమంత్రి కేసీఆర్ ని, రాష్ట్ర ప్రభుత్వ విప్ , శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని ఆయా మండలాలలో అసంపూర్తిగా నిలిచిపోయిన, చేపట్టాల్సిన పనులు వెంటనే చేపట్టాలని కోరుతూ ప్రసంగించారు.

బయటపడ్డ గ్రూపు విభేదాలు

ఆలేరు రైల్వే గేట్ ఆవరణలో బహిరంగ సభలో , రాజపేట మండలం దూది వెంకటాపురం లో కాంగ్రెస్ పార్టీలోని గ్రూపువిభేదాలు బయటపడ్డాయి. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో చేరుకునేసరికి పాదయాత్ర 600 కిలోమీటర్ల చేరుకుంది. బట్టి విక్రమార్క పాదయాత్రలో సైతం కాంగ్రెస్ పార్టీ ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గ నాయకులు గ్రూపులు గానే విడిపోయి , పోటీపడుతూ నువ్వా నేనా అన్నట్టుగా నినాదాలు చేసుకుంటూ చేశారు.

విమర్శలు ప్రతి విమర్శలు

ఆలేరు శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ని, టార్గెట్ చేస్తూ ఎమ్మెల్యేగా అనేక పనులలో కమిషన్లు తీసుకుంటుందని కాంగ్రెస్ పార్టీ వారు , ప్రచారం చేయగా, అంతే స్థాయిలో బీఆర్ఎస్ ఆయా మండల శ్రేణి నాయకులు ప్రతి విమర్శలు గుప్పిస్తూ ఒకరి స్థాయిలను ఒకరు నువ్వెంత నువ్వెంత అంటూ పత్రికా మీడియా ప్రకటనలలో నిలిచారు.

ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ - త్రిపురారం

మండల పరిధిలోని బొర్రాయపాలెం గ్రామపంచాయతీలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నోముల భగత్ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాద లు స్వీకరించి భక్తులతో, దేవా లయ కమిటీ సభ్యులతో కొద్దిసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి సుశీల, మాజీ ఎంపీపీ ధూళిపాళ్ల రామచంద్రయ్య, మండల మహిళా అధ్యక్షురాలు మంధా ధనలక్ష్మి వెంకటేశ్వర్లు, దేవస్థాన కమిటీ చైర్మన్ బిట్టు నరసయ్య, సర్పంచులు వెంకటమ్మ సైదయ్య, సుశీల నాయక్, జయరాం నాయక్, మాజీ సర్పంచ్ గడ్డం వెంకటేశ్వర్లు, బి ఆర్ఎస్ నాయకులు రామయ్య కాంతారెడ్డి సత్యనారాయణ, రాయనబోయిన వెంకన్న, నరసింహారావు మరియు భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్ తో టిప్పర్ దగ్ధం

నవతెలంగాణ - చివ్వెంల



షార్ట్ సర్క్యూట్‌తో టిప్పర్ దగ్ధం అయిన సంఘటన బండమీద చందుపట్ల నేషనల్ హైవే 365 రోడ్డుపై జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇంజన్ వేడెక్కడం వల్లనే టిప్పర్ తగలబడినట్లు తెలిపారు. సంఘటనా స్థలానికి ఫైర్ సిబ్బంది చేరుకొని మంటలార్పుతున్నారు.

జయలక్ష్మిరైస్‌మిల్ గౌడౌను పరిశీలించిన ప్రజాప్రతినిధులు, అధికారులు

- నవతెలంగాణ కథనానికి స్పందన

నవతెలంగాణ -కోదాడరూరల్



తరుగు పేరుతో రైతులను దోచుకుంటున్న మిల్లర్లు నవతెలంగాణలో గురువారం ప్రచురితమైన వార్తకు రెవెన్యూ అధికారులు, బీఎస్పీ నాయకులు స్పందించారు. గురువారం బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి పిల్లుట్ల శ్రీనివాస్ స్వయంగా జయలక్ష్మి రైస్ మిల్ గోడౌన్లను పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎందుకు తరుగు తీస్తున్నారని మిల్లు యాజమాన్యాన్ని ప్రశ్నించారు. రైతుల జీవితాలతో అటు వానలు ఇటు మిల్లర్లు ఆడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు త్వరగా మిల్లులను కేటాయించి ఉంటే ఇంత నష్టం వాటిల్లేది కాదని అన్నారు. వాతావరణం లో వస్తున్న మార్పులను దృష్ట్యా ఎంతో కొంతకు అమ్ముకోవాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు మూడు కేజీల తరుగు సంబంధించిన కాగితాలను నాయకులకు చూపించారు. సదరు మిల్లు యజమాని టిఆర్ఎస్ మెడలో కండువా వేసుకుని కనిపించడంతో చర్చనీయాంశంగా మారింది. స్పందించిన ఆర్డీవో కిషోర్ కుమార్ మిల్లుపై ఎంక్వయిరీ కోసం స్పెషల్ అధికారిగా అనంతగిరి తహసీల్దార్ సంతోష్ కుమార్ ని ఎంక్వయిరీ అధికారిని బాధ్యతలు అప్పగించి, తరుగు తీసుకుని విషయం నిజమైతే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఆలేరు నూతన ఎస్సైగా వెంకట శ్రీను

నవతెలంగాణ -ఆలేరురూరల్



ఆలేరు నూతన ఎస్సైగా వెంకట శ్రీను నియమితులయ్యారు .ఈ సందర్భంగా గురువారం జరిగిన బదిలీలో భాగంగా ఆలేరు రెండవ ఎస్సైగా పనిచేస్తున్న వెంకట శ్రీను నూతన ఎస్ఐ గా శుక్రవారం బాధ్యతలు స్వీకరించనున్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ - రాజాపేట

రాజాపేట మండలంలోని దూది వెంకటాపురం గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంగ నరేష్‌కు జెడ్పీటీసీ చామకూర గోపాల్ గౌడ్ రూ.10వేల చెక్కును గురువారం అందజేశారు. కార్యక్రమంలోబీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నక్కిర్త కనకరాజు గ్రామ శాఖ అధ్యక్షులు వస్పరి రవి యూత్ అధ్యక్షులు శిరీష్ గౌడ్, ఐలయ్య, బిక్షపతి, వస్పరి మల్లేష్, బీ ధన రాజు, బయన్న పాల్గొన్నారు.

వంటా వార్పుతో నిరసన

నవతెలంగాణ - నార్కట్‌పల్లి

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ను క్రమబద్దీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో కార్యదర్శులు చేపట్టిన సమ్మె గురువారం 7 వ రోజు వంట వార్పు కార్యక్రమం నిర్వహించి సహపంక్తి భోజనాలు చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో నార్కట్ పల్లి మండల జూనియర్ పంచాయితీ కార్యదర్శులు నరేష్ యాదవ్ వేముల గీతాంజలి ,శ్రీకాంత్, కృష్ణారెడ్డి వెంకన్నపాల్గొన్నారు.

బీజేపీని గద్దె దించండి.. దేశాన్ని రక్షించండి

- సీపీఐ మాజీ జాతీయ కార్యదర్శి కె.నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

నవతెలంగాణ- చండూరు



కేంద్రంలో బిజెపిని గద్దె దించండి దేశాన్ని రక్షించండి అని సీపీఐ మాజీ జాతీయ కార్యదర్శి కె.నారాయణ కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. గురువారం ముగింపు పాదయాత్ర చండూరుకు చేరుకుంది.నల్లగొండ జిల్లాలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలని ఏప్రిల్ 14 నుండి మే 4 వరకు సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా పోరు పాద యాత్ర బహిరంగ సభ స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో నెల్లికంటి సత్యం అధ్యక్షతన నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం కృష్ణా నదిలో తెలంగాణ వాటాను తీర్చాలని డిమాండ్ చేశారు.కమ్యూనిస్టులకు సుదీర్ఘమైన పోరాట చరిత్ర ఉన్నాద నీ పేర్కొన్నారు. వందేళ్ల కమ్యూనిస్టు చరిత్రలో ఎన్నో సుదీర్ఘ పోరాటాలు ప్రజా సమస్యలపై నిరంతరం ప్రజల కోసం 4,000 మంది పోరాట యోధులు బలిదానమయ్యారని గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ పోరాటంతో పాటు దేశ స్వతంత్రంలో సుదీర్ఘ పోరాటం చేసిన చరిత్ర కమ్యూనిస్టులదని చెప్పారు. నైజాం కి వ్యతిరేకంగా పోరాటం చేసిన చరిత్ర ఈ నల్లగొండ జిల్లాకు ఉందని ఈ నల్లగొండ నుండి పోరాటం మొదలైందని తెలిపారు.కమ్యూనిస్టులు పేద ప్రజల పక్షాన భూ సమస్యలపై జాతీయస్థాయిలో పోరాటం నిర్వహించామన్నారు.భిన్నత్వంలో ఏకత్వం మాదిరిగా బీజేపీ మినహా ఇతర పార్టీలన్నీ జాతీయస్థాయిలో ఏకమై బిజెపిని ఈ దేశం నుండి ప్రారదోలాలని కోరారు. మోడీ ప్రభుత్వం నుండి ఈ దేశాన్ని రక్షించి ప్రజలను కాపాడవలసిన బాధ్యత అదరిపై ఉందన్నారు. మోడీ ప్రభుత్వం నిత్యావసర వస్తువులపై ధరలు పెంచుకుంటూ పోతున్నదన్నారు. దేశ స్థాయిలో పోరాటానికి కేసీఆర్ కలిసి రావాలన్నారు. మునుగోడు ఉపఎన్నిక అవసరం కోసం కేసీఆర్ కమ్యూనిస్టులతో పొత్తు అని ఇక్కడ గెలిచిన తర్వాత మందలించకుండా పోయాడన్నాడు.ఓడ ఎక్కినాక ఓడ మల్లయ్య ఓడ దిగినంక బోడ మల్లయ్య అన్నట్లు ఉంది కేసీఆర్ సంగతిఅని విమర్శించారు. రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ కమ్యూనిస్టుల పని అయిపోయిందన్న వాళ్ల ఒక్కసారి కమ్యూనిస్టుల సభను చూడాలని కమ్యూనిస్టుల సభలు చూస్తే వారికి అర్థమవుతుందని అన్నారు. కమ్యూనిస్టులు సమానత్వవాదులు మనిషి కోసం పోరాటం చేసేవారు దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం చేసే వాళ్ళే కమ్యూనిస్టులు అన్నారు.కమ్యూనిస్టులకు ఘనమైన చరిత్ర ఉంది నల్లగొండ అంటే ఎర్రగొండ ఆనాటి నుండే నైజాం సాయిధ పోరాట చేసిన చరిత్ర ఈ కమ్యూనిస్టులకు ఉందన్నారు. కమ్యూనిస్టులకి పదవులు అవసరం లేదు పదవులు లేకున్నా ప్రజా సమక్షంలో ఉండి ప్రజా సమస్యల కోరారు కొరకు నిరంతరం పోరాటం చేస్తామని చెప్పారు..ఆనాడు నాగార్జునసాగర్ డ్యాం కొరకు పోరాటం చేసింది కమ్యూనిస్టులేనని తెలిపారు. నందికొండ గా పిలువబడే నాగార్జున సాగర్ ఇది కూడా కమ్యూనిస్టుల పోరాట ఫలితమే అని గుర్తు చేశారు.బహిరంగ సభ ముందు సీపీఐ వైస్ ఎంపీపీ మంద నర్సింహారెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జాతి కార్యవర్గ సభ్యుడు పళ్ల వెంక ట్ రెడ్డి ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఉజ్జిని రత్నాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, ఆ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, పల్లా నరసింహారెడ్డి పల్లా దేవేందర్ రెడ్డి ఆదిరెడ్డి పాదయాత్ర బృందం సభ్యులు జిల్లా కార్యవర్గ సభ్యుడు నలపరాజు రామలింగయ్య,తిప్పర్తి రాములు,,మండల కార్యదర్శి నడపరాజు సతీష్, తదితరులు పాల్గొన్నారు.

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చిట్ చాట్

- నయీం డైరీ ఏమైంది?
- నయీం నోట్లు, భూములు, బంగారం ఏమైనాయి?
- గ్యాంగ్ స్టార్ నయీమ్ కు ఈ ప్రభుత్వానికి తేడా ఏంటి?
- తెలంగాణలో పెరిగిన నిరుద్యోగ సమస్య
- తెలంగాణ సాధించిన ప్రగతి 5 లక్షల కోట్ల అప్పేనా?
- కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సాగునీటి ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం
- మీడియా చిట్ చాట్ లో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క



నవతెలంగాణ - భువనగిరి

గ్యాంగ్ స్టార్ నయీమ్ ఎన్‌కౌంటర్ జరిగి ఏండ్లు గడుస్తున్నా ఇంకా డైరీని బయట పెట్టకుండా ప్రభుత్వం ఎందుకు గోప్యంగా ఉంచుతున్నదని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ప్రశ్నించారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా 49వ రోజు గురువారం నాడు భువనగిరిలో మీడియాతో నిర్వహించిన చిట్ చాట్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నయీమ్ ఎన్కౌంటర్ తర్వాత ఆయన ఇంట్లో వేల కోట్ల రూపాయల నోట్లు, భూములు, బంగారం, ఆభరణాలు, వజ్రాలు దొరికినట్లు మీడియాలో ఐదారునెలపాటు కథనాలు వచ్చినప్పటికీ ప్రభుత్వం ఇప్పటివరకు వాటిని ఎందుకు బయట పెట్టడం లేదని నిలదీశారు. నయీం అక్రమంగా సంపాదించిన భూములన్ని ఇప్పుడు ఎవరి పాలు అయినాయో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నహీమ్ ఆస్తుల విషయాన్ని గోప్యంగా దాచిపెడుతూ దాటవేసే ధోరణి అవలంబిస్తున్న ఈ ప్రభుత్వానికి ఎన్‌కౌంటర్లో హతమైన గ్యాంగ్స్టర్ నయింకు పెద్ద తేడా ఏమున్నదని విమర్శించారు. . నయీమ్ ఎన్‌కౌంటర్ తర్వాత రికవరీ చేసిన ఆస్తులు అన్నిటిని ప్రభుత్వ ఖజానాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం డిజైన్ చేసిన ప్రాణహిత ప్రాజెక్టును చంపివేసి కాళేశ్వరం గారి డిజైన్ చేసి అన్నారం మేడిగడ్డ సుందిళ్ల బ్యారేజీలు కట్టి ఇప్పటి వరకు కేవలం 110 టీఎంసీలు మాత్రమే శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి ఎత్తిపోశారని తెలిపారు. శ్రీపాద ఎల్లంపల్లి నుంచి దిగువకు 1500 టీఎంసీల నీళ్లు వృథాగా సముద్రం పాలయ్యాయని వివరించారు. రూ. 1.25 లక్షలు ఖర్చు చేసి కట్టిన కాళేశ్వరం ద్వారా ఒక ఎకరాన్ని ఆధనంగా నీళ్లు ఇవ్వలేదన్నారు. ఆదిలాబాద్ నుంచి భువనగిరి వరకు పాదయాత్ర చేసిన గ్రామాల్లో ప్రజలు సరైన ఇండ్లు లేక, కొలువులు రాక, ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి వల్ల భూములపై హక్కులు కోల్పోయి సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతుండగా రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రగతి భవన్, సెక్రటేరియట్ కట్టి తెలంగాణ వెలిగిపోతుందని అనడం విడ్డూరమన్నారు. తెలంగాణ రాష్ట్రం వెలిగిపోవట్లేదని సీఎం కేసీఆర్ మాత్రం తెలంగాణ సంపదను దోపిడీ చేసి దేశంలో పార్లమెంటు విపక్ష అభ్యర్థుల ఎన్నికలకు అయ్యే ఖర్చు భరిస్తానని చెప్పేంత వెలిగిపోతున్నాడని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 12 లక్షలు ఉన్న నిరుద్యోగ సమస్య 30 లక్షలకు పెరిగిందని, రాష్ట్రంలో ఇంత పెద్దగా నిరుద్యోగ సమస్య పెరిగిపోతుంటే తెలంగాణ ఎట్లా వెలిగినట్టు అవుతుందని ప్రభుత్వాన్ని నిలదీశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తిరిగి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు పూర్తి చేస్తామని ఇందిరా సాగర్ రాజీవ్ సాగర్ కాంతాలపల్లి పాలమూరు -రంగారెడ్డి సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. బీఆర్ఎస్ పార్టీ తప్పకుండా విఆర్ఎస్ తీసుకుంటుందని జోస్యం చెప్పారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ద్వారా నీళ్లు నిధులు నియామకాలు కాకుండా ప్రజలలో అసహనంఅసంతృప్తులు మాత్రం మిగిలాయని ఆవేదన వ్యక్తపరిచారు. విలేకరుల సమావేశంలో డిసిసి అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కుడుదుల నగేశ్, పీసీసీ కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, పీసీసీ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్, పట్టణ అధ్యక్షులు బిసుకుంట్ల సత్యనారాయణ ,చల్లగురుగుల రఘుబాబు పాల్గొన్నారు

నిరంతర సంకీర్తన ప్రారంభించాలని ఈఓ గీతకు వినతి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

నిరంతర అఖండ లక్ష్మీ నరసింహ స్వామి సంకీర్తన ప్రారంభించాలని కోరుతూ జానపద వృత్తి కళాకారుల సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గురువారం యాదాద్రిదేవాలయ కార్యనిర్వాహణాధికారి గీతకు వినతిపత్రం అందజేశారు. భజనలకు వచ్చే కళాకారులకు రవాణా చార్జీలు, భోజన వసతి, ప్రాథమిక సౌకర్యాలు , ఉచిత దర్శనం కల్పించాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో విజయ శంకర స్వామీజీ అన్నమయ్య కళాక్షేత్ర పీఠాధిపతులు.



కంచర్ల శ్రీనివాసరావు భక్త రామదాసు వారసులు పదవతరం. శంకరనంద గిరి స్వామి. బుచ్చి బుచ్చి దాసు గీతాశ్రమం పీఠాధిపతి. కళాబందు డాక్టర్ జి అనూహ్య రెడ్డి, టాలీవుడ్ ప్రొడ్యూసర్ స్టైలిష్ కోవిదా సహోదయ ఫౌండేషన్ ఫౌండర్, తెలంగాణ జానపద సంఘం గౌరవ అధ్యక్షులు. డాక్టర్ కావూరి శ్రీనివాస శర్మ, ప్రముఖ కవి శాసన చారిత్రక పరిశోధకుడు శ్రీనాథ మహాకవి వంశీకుడు. చినుకు కల్చరల్ సొసైటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూర్తి , జానపద వృత్తి కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం జె వినోద్ కుమార్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ కొండూరి భాస్కర్, తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి మేడి ముకుంద, రాష్ట్ర నాయకులు రామగిరి హరిణి, లావణ్య, మహేందర్, తొట్ల వెంకటలక్ష్మి, ప్రియాంక, సంధ్య, ఐశ్వర్య, తదితరులు పాల్గొన్నారు.